


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక


ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 288 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప శనివారం 20 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :288 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA SAT 20 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur






## గుడివాడ అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

- హోంమంత్రి అనితపై వ్యాఖ్యల నేపథ్యంలో అమర్‌నాథ్‌పై మహిళా కమిషన్ సీరియస్
- ఈ నెల 24న విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం
- సుమోటోగా కేసు నమోదు చేసినట్లు తెలిపిన కమిషన్
- తన వ్యాఖ్యలను టీడీపీ వక్రీకరించిందన్న గుడివాడ అమర్‌నాథ్
- మహిళల గౌరవానికి భంగం కలిగించేలా వ్యాఖ్యలు ఉన్నాయని కమిషన్ భావన

- మిగతా 2లో

## సాయికృష్ణ, క్రాంతికుమార్ మరణాలపై
# సీబీఐ విచారణ జరపాలి

- సాయికృష్ణ ఇంటికి జగన్ వెళ్లేంత వరకు ప్రభుత్వం ఎందుకు స్పందించలేదన్న అంబటి
- జగన్ వెళితే తప్ప సీఐ మీద కేసు నమోదు చేయరా అని ప్రశ్న
- మరణాల వెనుక సీఐతో పాటు ఉన్నతాధికారుల హస్తం ఉందని ఆరోపణ



- మిగతా 2లో

## కోల్‌కతాలో పారిశ్రామిక దిగ్గజాలతో
# నారా లోకేశ్ వరుస భేటీలు

- ఏపీకి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా మంత్రి లోకేష్ కోల్‌కతా పర్యటన
- ఈవీ, సోలార్, స్టీల్, ఆగ్రో రంగాల దిగ్గజాలతో వరుస భేటీలు
- రాయలసీమలో సోలార్ హబ్, నెల్లూరులో ఈవీ యానోడ్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
- అమరావతి, పారిశ్రామిక కారిడార్లను చూపుతూ పరిశ్రమల స్థాపనకు ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని కంపెనీల ప్రతినిధుల హామీ

- మిగతా 2లో





## కొడాలి నానిపై విచారణకు ఏపీ ప్రభుత్వం అనుమతి

- 2021 ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో నాని అనుచిత వ్యాఖ్యలు
- అప్పట్లో నానిపై విచారణకు అనుమతిని ఇవ్వని వైసీపీ ప్రభుత్వం
- కృష్ణా జిల్లా కలెక్టర్ ప్రతిపాదన మేరకు విచారణకు అనుమతించిన ప్రభుత్వం

పెన్ పవర్ డెస్క్: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తన ఘాటు వ్యాఖ్యలతో, బూతు పురాణాలతో నిత్యం వార్తల్లో నిలిచిన మాజీ మంత్రి కొడాలి నానికి కూటమి ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. నాటి పంచాయతీ

- మిగతా 2లో



## ఫుట్‌పాత్‌పై నడక ప్రాథమిక హక్కు:
# సుప్రీంకోర్టు కీలక తీర్పు

- ఫుట్‌పాత్‌పై నడవడం ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు ప్రకటన
- మోటారు వాహనాల కన్నా పాదచారులకే అధిక ప్రాధాన్యం
- ఫుట్‌పాత్‌ల నిర్మాణం, నిర్వహణ స్థానిక సంస్థల బాధ్యత అని స్పష్టీకరణ
- కర్ణాటకలో బాలుడి మృతి ఘటనపై విచారణ సందర్భంగా కీలక తీర్పు

పెన్ పవర్ డెస్క్:దేశంలో పాదచారుల భద్రతకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక కీలక తీర్పును వెలువరించింది. సక్రమంగా నిర్మించి, నిర్వహించే ఫుట్‌పాత్‌లపై నడవడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మోటారు వాహనాల రాకపోకల కంటే పాదచారుల హక్కులకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ధర్మాసనం తేల్చి చెప్పింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఏ.ఎస్. చందూర్‌కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(డి)

- మిగతా 2లో

## మోదీ 24 కోట్ల ఉద్యోగాలు
# బాకీ ఉన్నారు



- సంగారెడ్డిలో రాహుల్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన జగ్గారెడ్డి దంపతులు
- రాహుల్ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారన్న జగ్గారెడ్డి
- దేశం కోసం మోదీ ఏం చేశారో బీజేపీ నేతలు చెప్పగలరా అని ప్రశ్న

- మిగతా 2లో




## తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన...
# జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే

- తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సన్నాహాలు
- జూన్ 25 నుంచి ఇంటింటికి వచ్చి వివరాల సేకరణ
- సుమారు 25 ఏళ్ల తర్వాత జరుగుతున్న అతిపెద్ద కసరత్తు
- సన్నద్ధతపై అధికారులతో సీఈఓ సుదర్శన్ రెడ్డి సమీక్ష

పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. సుమారు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) – 2026' కార్యక్రమాన్ని జూన్ 25 నుంచి చేపట్టనున్నారు. ఈ కార్యక్రమ సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి

- మిగతా 2లో

## సీఎం చంద్రబాబును కలిసిన సాయికృష్ణ తల్లి, కుటుంబ సభ్యులు

- విజయవాడ యువకుడు సాయి కృష్ణ అదృశ్యంపై సీఎం చంద్రబాబు స్పందన
- బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వ అండ ఉంటుందని హామీ
- కేసుపై ఇప్పటికే ఉన్నతస్థాయి దర్యాప్తు జరుగుతోందని వెల్లడి
- దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- మే 9 నుంచి కనిపించకుండా పోయిన సాయి కృష్ణ



- మిగతా 2లో

# అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా..



- ఇటీవల అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రక ఒప్పందం
- కొనసాగింపుగా స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన అమెరికా-ఇరాన్ చర్చలు
- ఒప్పందం అమలు, పర్యవేక్షణపై ఈ చర్చలు
- అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ ప్రకటన
- సాంకేతిక, లాజిస్టిక్ కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడి
- దాంతో చర్చలు కూడా వాయిదా

- మిగతా 2లో

## ఫొటో కోసం ప్రాధేయపడాల్సిన అవసరం లేదు..
# ట్రంప్‌నకు మెలోని కౌంటర్

పెన్ పవర్ డెస్క్:ఫ్రాన్స్ వేదికగా జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తనతో ఫొటో దిగడానికి ఉబలాట పడ్డారంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# కాపుల ఓట్ల కోసం వైసీపీ ప్రత్యేక వ్యూహం రెడీ చేసిందా?

వైసీపీ కాపు సామాజికవర్గం ఓట్లపై కన్నేసింది. వచ్చే ఎన్నికల్లో కాపు సామాజికవర్గాన్ని తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నం ప్రారంభించింది. కూటమిలో ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కాపు సామాజికవర్గం లో నెలకొన్న అసంతృప్తిని క్యాష్ చేసుకునేందుకు వడి వడిగా చర్యలను ప్రారంభించింది. ప్రధానంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను గెలుచుకునేందుకు పావులు కదుపుతోంది. గత రెండేళ్ల కాలంలో కాపు సామాజికవర్గానికి కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని కాపులు బలంగా నమ్ముతున్న సమయంలో వారికి తాము అండగా ఉన్నామంటూ వైసీపీ ముందుకు వస్తుంది.

కోనసీమ జిల్లాలో...

అందులో భాగంగానే కాపు నేతల సమావేశం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరగనుంది.ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఈ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కోనసీమ జిల్లాలోలని వెంకటాయ పాలెంలో ఈ నెల 21వ తేదీన ఈ సమావేశం జరగనుంది. లంచ్ మీటింగ్ కు వైసీపీలో ఉన్న కీలక కాపునేతలకు ఆహ్వానం పలికారు.మరో రెండు విడతలుగా కాపు నేతల ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, కాపు సామాజికవర్గానికి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరగనుంది. భవిష్యత్ కార్యాచరణను చర్చించనున్నారు. వరస మీటింగ్ లు జరుపుతూ కాపు సామాజికవర్గం ఓట్లను ఆకట్టుకునేందుకు ఈ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది.

కాపు కార్పొరేషన్ ఉద్యోగాలకు...

కాపులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయకపోవడం, కాపు కార్పొరేషన్ కు నిధులను కేటాయించకపోవడం వంటి అంశాలతో ప్రధానంగా ఆ సామాజికవర్గంలో అసంతృప్తి నెలకొంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో కాపు కార్పొరేషన్ కు నివధులు కేటాయించే విషయాన్ని ఊరు వాడా తిరిగి ప్రత్యేకంగా సమావేశాలు పెట్టి చెప్పనున్నారు. అలాగే కాపు సామాజికవర్గం నుంచి కేవలం ఉప ముఖ్యమంత్రి పదవికే పవన్ కల్యాణ్ డిసైడ్ అయ్యారని, మరో పదిహేనేళ్ల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉంటారన్న పవన్ వ్యాఖ్యలను కూడా పదే పదే ప్రచారం చేస్తూ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న కాపు సామాజికవర్గాన్ని తమ వైపునకు తిప్పుకునేందుకే వైసీపీ తొలి ప్రయత్నం మొదలు పెట్టిందనే చెప్పాలి.

## మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తన మార్క్ పొలిటికల్ కామెంట్స్‌తో మరోసారి వార్తల్లో నిలిచారు. సంగారెడ్డి వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగ్గారెడ్డి, ఆయన భార్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు.సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ లాంటి జాతీయ స్థాయి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నాడు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చినవేనని జగ్గారెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ కష్టపడి నిర్మించిన ఇలాంటి ప్రభుత్వ ఆస్తులను... నేటి బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రైవేటీకరణ చేస్తూ లూటీ చేస్తోందని మండిపడ్డారు."నెహ్రూ పాలనను బ్రేక్ చేశామని బీజేపీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. రాహుల్ గాంధీ ముత్తాత (నెహ్రూ), నానమ్మ (ఇందిరా గాంధీ), తండ్రి (రాజీవ్ గాంధీ), తల్లి (సోనియా గాంధీ) ఈ దేశం కోసం ఏం త్యాగాలు చేశారో, ఎలాంటి సంస్థలు నిర్మించారో నేను ఆధారాలతో సహా వివరిస్తా. మరి గత 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న ప్రధాని మోదీ దేశానికి ఏం చేశారో బీజేపీ నేతలు సమాధానం చెబుతారా?" అని సూటిగా ప్రశ్నించారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని... ఈ లెక్కన దేశ యువతకు ఇప్పటివరకు ఏకంగా 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారంటూ జగ్గారెడ్డి మండిపడ్డారు. దేశం బాగుపడాలన్నా, నిరుద్యోగం అంతమవ్వాలన్నా రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం ప్రెస్‌మీట్‌లకే పరిమితం కాకుండా.. రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల జ్ఞాపకార్థం జగ్గారెడ్డి దంపతులు దాదాపు 350 మంది పాఠశాల చిన్నారులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.

## ఫుట్‌పాత్‌పై నడక ప్రాథమిక హక్కు: సుప్రీంకోర్టు కీలక తీర్పు

- మొదటి పేజీ తరువాయి

(దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా సంచరించే హక్కు), ఆర్టికల్ 21 (జీవించే హక్కు)లలో భాగంగానే ఫుట్‌పాత్‌పై నడిచే హక్కు కూడా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. గౌరవప్రదమైన జీవనానికి సురక్షితమైన ఫుట్‌పాత్‌లు అత్యవసరమని, వాటిని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జస్టిస్ నరసింహ తన తీర్పులో వివరించారు.

కర్ణాటకలో చోటుచేసుకున్న ఒక విషాద ఘటన ఈ తీర్పునకు నేపథ్యంగా నిలిచింది. పాఠశాలకు వెళుతున్న ఒక బాలుడిని లారీ ఢీకొట్టడంతో అతడు మరణించాడు. ఆ ప్రాంతంలో సరైన ఫుట్‌పాత్ లేకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తేలింది. ఈ కేసులో బాధితుడి కుటుంబానికి చెల్లించాల్సిన పరిహారాన్ని సుప్రీంకోర్టు రూ.11.44 లక్షలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది.దేశంలోని నగరాల్లో ఫుట్‌పాత్‌లు సక్రమంగా లేకపోవడం, ఆక్రమణలకు గురికావడం లేదా పూర్తిగా అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను కోర్టు ప్రస్తావించింది. దీనిని ఒక నాగరికతా సమస్యగా న్యాయస్థానం అభివర్ణించింది. రహదారులు ఉన్న ప్రతిచోటా ఫుట్‌పాత్‌లను నిర్మించి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, పంచాయతీలదేనని గుర్తు చేసింది. పాదచారుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని సూచించింది. ఈ చారిత్రాత్మక తీర్పు భవిష్యత్తులో పట్టణ ప్రణాళిక విధానాలపై గణనీయమైన ప్రభావం చూపుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# అప్పట్లో తాడేపల్లిగూడెంలో సీఐ నాగరాజుపై తీవ్ర ఆరోపణలు..

# స్టేషన్‌లోనే సెటిల్‌మెంట్ల రాజకీయం?

- పాత్రికేయులకు అడ్డుకట్ట, ఫిర్యాదుదారులకు ఇబ్బందులు..
- నాగరాజు వ్యవహారశైలిపై మళ్లీ తాడేపల్లిగూడెంలో చర్చ
- స్టేషన్ గేట్లు మూసి సెటిల్‌మెంట్లు జరిగేవా? ఫిర్యాదుదారుల పట్ల దురుసు వ్యవహారం?
- మొన్నటి ఘటన తో నాగరాజు ప్రవర్తన ఇప్పటికీ తాడేపల్లి గూడెంలో చర్చే
- గెస్ట్ హౌస్‌లలో బేరసారాల ప్రచారం... ఆస్తులు, ప్రభావంపై స్థానిక వర్గాల్లో చర్చ

**తాడేపల్లిగూడెం పట్టణంలో సీఐగా పనిచేసిన నాగరాజు వ్యవహారశైలిపై అప్పట్లో వినిపించిన ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమవుతున్నాయి. స్టేషన్‌లో సెటిల్‌మెంట్లు, పాత్రికేయుల ప్రవేశంపై ఆంక్షలు, ఫిర్యాదుదారుల పట్ల దురుసు ప్రవర్తన వంటి అంశాలపై పలువురు అప్పట్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు స్థానిక వర్గాలు గుర్తు చేస్తున్నాయి.**

**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం జూన్ 19:**

తాడేపల్లిగూడెం పట్టణంలో సీఐగా పనిచేసిన కాలంలో నాగరాజు వ్యవహారశైలిపై అప్పట్లో వినిపించిన వివిధ ఆరోపణలు ప్రస్తుతం మరోసారి చర్చకు వస్తున్నాయి. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం, మీడియాతో సంబంధాల విషయంలో ఆయన తీరు వివాదాస్పదంగా మారిందని పలువురు అప్పట్లో ఆరోపించినట్లు స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి.

పట్టణంలోని కొంతమంది పాత్రికేయులను పోలీస్ స్టేషన్‌కు రానివ్వకుండా అడ్డుకునేవారని, ఎవరైనా సమాచారం కోసం స్టేషన్‌కు వస్తే "మీకు ఇక్కడ ఏమి పని?" అంటూ ప్రశ్నించేవారని ఆరోపణలు వినిపించాయి. అయితే ఒక టీవీ ఛానల్ ప్రతినిధితో మాత్రం సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ సమాచారం పంచుకునేవారని అప్పట్లో చర్చ సాగింది.ఫిర్యాదులతో స్టేషన్‌కు వచ్చిన సాధారణ ప్రజల పట్ల కూడా దురుసుగా వ్యవహరించేవారనే విమర్శలు వ్యక్తమయ్యాయి. కొందరు బాధితులు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన సందర్భాల్లో సరైన స్పందన లభించలేదని, పోలీస్ స్టేషన్‌లో భయాందోళనల వాతావరణం నెలకొనేదని స్థానికులు గుర్తు చేస్తున్నారు.కొన్ని ఘటనల్లో వ్యక్తులపై తీవ్రంగా దాడులు జరిగాయని, ఆ ఘటనల వల్ల బాధితులు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారనే ఆరోపణలు కూడా అప్పట్లో వినిపించాయి. అనంతరం విషయం బయటకు రాకుండా రహస్యంగా వైద్యసేవలు అందించినట్లు ప్రచారం జరిగినా, అధికారికంగా అలాంటి అంశాలు ఎప్పుడూ ధృవీకరించబడలేదు.ఇక సెటిల్‌మెంట్ల వ్యవహారంలో నాగరాజు పేరు తరచూ వినిపించేదని స్థానిక రాజకీయ, వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. పోలీస్ స్టేషన్ గేట్లు మూసివేసి మరీ లోపల రాజీ చర్చలు నిర్వహించేవారని, కొన్ని వ్యవహారాల్లో లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. ఒక సెటిల్‌మెంట్ వ్యవహారంలో రూ.50 లక్షల వరకు వసూలు చేశారనే ప్రచారం కూడా సాగింది.

సాయంత్రం సమయాల్లో భీమవరం రూరల్ సర్కిల్ పరిధిలోని ఒక మాజీ ఎమ్మెల్యేకు సంబంధించిన చేపల చెరువుల వద్ద ఉన్న గెస్ట్ హౌస్‌లు, తాడేపల్లిగూడెం రూరల్ ప్రాంతంలోని తోటల వద్ద బేరసారాలు జరిగేవన్న ఆరోపణలు వినిపించాయి. ఆర్థిక లావాదేవీలు అధికారిక వ్యవస్థకు దూరంగా సాగేవన్న చర్చ కూడా అప్పట్లో స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.

నాగరాజు పోలీస్ శాఖలోని ఒక ఉన్నతాధికారి బంధువు కావడంతో తన ప్రభావాన్ని ఉపయోగించుకునేవారని, తాను నిజాయితీపరుడిననే ప్రచారాన్ని కింది సిబ్బంది ద్వారా నిర్వహించేవారనే విమర్శలు కూడా వ్యక్తమయ్యాయి. మరోవైపు భారీ ఆస్తులు, విస్తారమైన భూములు, విలాసవంతమైన జీవనశైలి గురించి స్థానిక వర్గాల్లో తరచూ చర్చ నడిచేదని సమాచారం. మొత్తానికి ప్రజలను రక్షించాల్సిన రక్షకులే ... ప్రజలను పీక్కుతినే బక్షకులుగా మారితే .. సామాన్య ప్రజలు న్యాయం కోసం ఇంకెక్కడికి వెళ్లాలి... ?

## అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా..

అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన కీలక చర్చలు వాయిదా పడ్డాయి. ఈ చర్చల్లో ఖతార్, పాకిస్థాన్ కూడా పాల్గొనాల్సి ఉంది. ఈ విషయాన్ని స్విట్జర్లాండ్ విదేశాంగ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. చర్చల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామని, దానికి సంబంధించిన సన్నాహక పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతానికి దీనిపై మరింత సమాచారం ఇవ్వలేమని పేర్కొంది. మరోవైపు, ఇరాన్‌తో సాంకేతిక చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేపట్టాల్సిన పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ వెల్లడించింది. అయితే, చర్చల కోసం సన్నాహాలు కొనసాగుతున్నాయని, ఇటీవల కుదిరిన అవగాహన ఒప్పందం అమలు లక్ష్యంగా తదుపరి దశ చర్చలు ప్రారంభించడంపై ఇరుపక్షాలు దృష్టి సారించాయని తెలిపింది. "లాజిస్టిక్స్ పరమైన అంశాలు ఎప్పుడూ సులభంగా ఉండవు" అని వైట్‌హౌస్ ప్రతినిధి పేర్కొన్నారు. అంతకుముందు, వైట్‌హౌస్‌లో మాట్లాడిన వాన్స్.. ఈ వారాంతంలోనే చర్చలు ప్రారంభం కావచ్చని అంచనా వేశారు. అయితే, ఇరాన్ నుంచి ప్రతినిధులు బయటకు రావడం అంత సులభం కాదని, సమన్వయం సవాలుగా మారిందని ఆయన అంగీకరించారు. అమెరికా బృందానికి తానే నాయకత్వం వహించనున్నట్టు స్పష్టం

చేశారు. ఇప్పటికే కుదిరిన రాజకీయ ఒప్పందాన్ని ఆచరణలో పెట్టడం, దాని అమలు, పర్యవేక్షణ, నిబంధనలపై స్పష్టత కోసం ఈ చర్చలు జరగాల్సి ఉంది. "మేము మాటలను నమ్మం. చేతలను, ప్రవర్తనను మాత్రమే విశ్వసిస్తాం" అని వాన్స్ పేర్కొంటూ, చర్చల్లో అమెరికా వైఖరి ఎలా ఉండబోతోందో స్పష్టం చేశారు. ప్రస్తుతానికి కొత్త షెడ్యూల్‌ను ప్రకటించనప్పటికీ, వీలైనంత త్వరగా చర్చలు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.

## సాయికృష్ణ, క్రాంతికుమార్ మరణాలపై సీబీఐ విచారణ జరపాలి

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన విజయవాడ సాయికృష్ణ మిస్సింగ్ వ్యవహారం, అలాగే క్రాంతికుమార్ అనుమానాస్పద మృతి కేసులపై సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో సాగుతున్న పోలీసుల దుర్మార్గాలపై తమ పోరాటం ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సాయికృష్ణ ఇంటికి వైసీపీ అధినేత జగన్ వెళ్లి పరామర్శించే వరకు ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన నిలదీశారు."గత నెల 28వ తేదీనే అడ్వకేట్ కనకదుర్గ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. అయినా సరే బాధ్యులైన పోలీసులపై ఎందుకు కేసు నమోదు చేయలేదు? జగన్ ఆ కుటుంబానికి అండగా నిలబడేందుకు వెళ్తే తప్ప సీఐ మీద కేసు నమోదు చేయరా? అంటే రాష్ట్రంలో లాకప్ డెత్ జరిగిందని ప్రభుత్వం పరోక్షంగా అంగీకరించినట్లే కదా" అని ప్రశ్నించారు.

సాయికృష్ణ పిన్ని కనకదుర్గ హైకోర్టులో పిల్ దాఖలు చేసిన తర్వాతే అసలు కథ ప్రారంభమైందని, కేవలం సీఐ నాగరాజును సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని మండిపడ్డారు. పేరిపోగు క్రాంతికుమార్ కూడా సదరు సీఐ పెట్టిన థర్డ్ డిగ్రీ టార్చర్ భరించలేకే ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ రెండు మరణాల వెనుక సీఐతో పాటు ఇంకా చాలా మంది ఉన్నతాధికారుల హస్తం ఉందని, వారందరినీ ఈ కేసులో నిందితులుగా చేర్చాలని డిమాండ్ చేశారు.

సాయికృష్ణ మృతదేహానికి సంబంధించిన ఫొటోలు, కాళ్లపై ఉన్న గాయాల దృశ్యాలు ఫేక్ అంటూ జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్న ప్రచారాన్ని అంబటి రాంబాబు తీవ్రంగా తప్పుపట్టారు. "అవి ఫేక్ ఫొటోలు అయితే సాయికృష్ణను బతికుండగా చూపించండి. ఒకవేళ నేను చూపించిన ఆధారాలు తప్పు అయితే నాపై లీగల్‌గా కేసు పెట్టుకోండి. చనిపోయిన సాయికృష్ణ కుటుంబం తాము జనసేన పార్టీ వారమని స్వయంగా చెబుతున్నా.. కూటమి నాయకులు ఆ ఇంటికెళ్లి పరామర్శించకపోగా, కేసును రాజీ చేయాలని చూడటం సిగ్గుచేటు. కనీసం ఆ తల్లి అడుగుతున్న సాయికృష్ణ అస్థికలను కూడా ఇవ్వకుండా మాయం చేశారు. జనసేన నాయకులుగా ఉండి సొంత క్యాడర్‌కు న్యాయం చేయలేనప్పుడు ఏం ప్రయోజనం?" అంటూ దుయ్యబట్టారు.

విపక్షంగా బాధితులకు న్యాయం చేయాలని తాము చూస్తుంటే కూటమి ప్రభుత్వం తమపై బురద జల్లడం దుర్మార్గమన్నారు. సాయికృష్ణ కేసులో తెరవెనుక ఉన్న పాత్రధారులంతా బయటకు రావాలని, అలాగే దళిత యువకుడు క్రాంతికుమార్ కుటుంబానికి కూడా ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార బలంతో సాయికృష్ణ కుటుంబాన్ని మాయ చేసి ఉండొచ్చు కానీ... నిర్వీర్యమైన పోలీస్ వ్యవస్థ పనితీరుపై, ప్రభుత్వ అరాచక పోకడలపై వైసీపీ చట్టపరమైన, రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తుందని అంబటి రాంబాబు హెచ్చరించారు.

## తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన... జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే

- మొదటి పేజీ తరువాయి

గురువారం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓలు), ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు), అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డితో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఈ ప్రక్రియలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, వాటిని ధృవీకరిస్తారు. నకిలీ, మరణించిన మరియు చిరునామా మారిన ఓటర్లను జాబితా నుంచి తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 35,000 మందికి పైగా బీఎల్ఓలు, దాదాపు 26,000 మంది బూత్ లెవల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించనున్నారు.

2026 అక్టోబర్ 1వ తేదీని అర్హత తేదీగా ప్రామాణికంగా తీసుకుని తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 3.39 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఈ సర్వేలో సమగ్రంగా పరిశీలించనున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## గుడివాడ అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల విషయంలో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసినట్లు కమిషన్ స్పష్టం చేసింది.

వివరణ ఇచ్చేందుకు జూన్ 24వ తేదీ ఉదయం 11 గంటలకు కమిషన్ ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని అమర్‌నాథ్‌ను నోటీసులో ఆదేశించారు. తన వ్యాఖ్యలకు సంబంధించి తగిన ఆధారాలతో సహా వివరణ ఇవ్వాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా స్పందించని పక్షంలో, అందుబాటులో ఉన్న ఫిర్యాదులు, వీడియో క్లిప్‌లు, ఇతర ఆధారాల బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషన్ హెచ్చరించింది.

ఇటీవల మంత్రి అనితను ఉద్దేశిస్తూ అమర్‌నాథ్ పరుష వ్యాఖ్యలు చేశారు. ఆమెను "మేకప్ మినిస్టర్" అని, ఆమె మేకప్‌తో గోడలకు పుట్టీ పెట్టుకోవచ్చని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి.అయితే, తన వ్యాఖ్యలపై అమర్‌నాథ్ తర్వాత స్పందించారు. టీడీపీ తన మాటలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తోందని ఆరోపించారు. తాను మహిళలను గానీ, ఏ వర్గాన్ని గానీ కించపరచలేదని, ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలకు మాత్రమే బదులిచ్చానని తెలిపారు. తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, భవిష్యత్తులో అనిత తీరు మారకపోతే ఇలాగే స్పందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలను మహిళల గౌరవానికి భంగం కలిగించేవిగా పరిగణిస్తూ మహిళా కమిషన్ ఈ చర్యలు చేపట్టింది.

## సీఎం చంద్రబాబును కలిసిన సాయికృష్ణ తల్లి, కుటుంబ సభ్యులు

విజయవాడలో సంచలనం సృష్టించిన యువకుడు గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. సాయికృష్ణ కుటుంబాన్ని శుక్రవారం ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కేసుపై ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణ జరుగుతోందని, దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులు ఇవాళ స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి సీఎం చంద్రబాబు వద్దకు వెళ్లారు. ఆయనను కలిసి తమ ఆవేదనను విన్నవించుకున్నారు. వారి గోడును ఓపికగా విన్న ముఖ్యమంత్రి, బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.మే 9న ఒక కేసు విచారణ నిమిత్తం కృష్ణలంక పోలీసులు సాయికృష్ణను తీసుకెళ్లారని, అప్పటి నుంచి అతని ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇది కస్టోడియల్ డెత్ అయి ఉండవచ్చని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే, సాయికృష్ణ అదృశ్యమయ్యాడని, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు చెబుతున్నారు.ఈ ఘటనపై ఇప్పటికే స్పందించిన ప్రభుత్వం, కృష్ణలంక సీఐ నాగార్జును సస్పెండ్ చేసింది. సింగపూర్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన వెంటనే చంద్రబాబు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సీఎస్, డీజీపీలతో సమీక్ష నిర్వహించి, నిష్పాక్షిక విచారణకు సీనియర్ ఐపీఎస్ అధికారిని నియమించారు. మరోవైపు, ఈ కేసుపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు విచారిస్తుండగా, తదుపరి విచారణ జూన్ 29కి వాయిదా పడింది.

## ఫొటో కోసం ప్రాధేయపడాల్సిన అవసరం లేదు.. ట్రంప్‌నకు మెలోని కౌంటర్

- మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. ఆయన వ్యాఖ్యల్ని మెలోని ఖండించారు. తానెప్పుడూ ఫొటో కోసం ప్రాధేయపడలేదని పేర్కొన్నారు. ఇలా చెప్పుకోవడం ట్రంప్‌నకు ఇదేం కొత్తకాదంటూ మండిపడ్డారు.ఇటాలియన్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశంలో జార్జియా మెలోని తనతో ఫొటో దిగడానికి వేడుకున్నారని ట్రంప్ అన్నారు. ఆమె పట్టుబట్టడంతో జాలిపడి ఫొటో దిగడానికి అంగీకరించానని పేర్కొన్నారు. ట్రంప్ వ్యాఖ్యలను ఆమె తోసిపుచ్చారు. తాను గానీ, ఇటలీ దేశం గానీ ఎవరినీ బతిమిలాడవని స్పష్టం చేశారు. మిత్రదేశాల పట్ల ట్రంప్ ఇలా ప్రవర్తించడంపై విచారం వ్యక్తం చేశారు.ట్రంప్ వ్యాఖ్యలు తమ ప్రధానిని అవమానించేలా ఉన్నాయని పేర్కొంటూ ఆ దేశ విదేశాంగ మంత్రి ఆంటోనియో తజాని తన అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆయన జూన్ 21, 22 తేదీల్లో అమెరికాలో పర్యటించాల్సి ఉంది. గతంలో పోప్ వ్యవహారంలోనూ ట్రంప్, మెలోని మధ్య విభేదాలు తలెత్తాయి. ఇరాన్‌తో యుద్ధాన్ని వ్యతిరేకించిన పోప్ వ్యాఖ్యలను ట్రంప్ తప్పుబడుతూ.. వామపక్ష తీవ్రవాదులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదంటూ మెలోని ఖండించారు. ఇరాన్ విషయంలో తన చర్యలను విమర్శించడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్.. ఆమెకు ధైర్యం లేదని విమర్శించారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# గుడిబండలో విత్తన పెల్లెటైజేషన్ అవగాహన

ఎల్‌నినో ప్రభావానికి రైతులకు భరోసా పద్ధతులు
ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ శిక్షణ కార్యక్రమం
బూదిపల్లి రైతులకు ఆధునిక సాగు మార్గదర్శకాలు





బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, అనంతపురం, జూన్ 19: గుడిబండ మండలంలోని బూదిపల్లి గ్రామంలో రైతులకు మరియు అధికారులకు విత్తన పెల్లెటైజేషన్, ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, ప్రకృతి వ్యవసాయ విభాగం ఇన్‌చార్జి రఘు రైతులకు విత్తన పెల్లెటైజేషన్ ప్రక్రియ, దాని ప్రయోజనాలు, ఎల్‌నినో పరిస్థితుల్లో ఈ విధానం ప్రాముఖ్యత గురించి వివరించారు. విత్తనాలను బీజామృతం, బంకమట్టి, ఘన జీవామృతం, బూడిదతో శుద్ధి చేసి గుళికలుగా తయారు చేస్తారని, ఈ గుళికలు మూడు నెలల వరకు పురుగుల నష్టం లేకుండా భద్రంగా ఉంటాయని, వర్షం పడగానే మొలకెత్తే సామర్థ్యం కలిగి ఉంటాయని తెలిపారు. ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ విధానంలో 25 నుండి 30 రకాల పంటల విత్తనాలను ముందుగానే వేసి వర్షం వచ్చిన వెంటనే మొలకెత్తేలా చేస్తారని, వర్షాభావ పరిస్థితుల్లో ఇవి పశువులకు మేతగా ఉపయోగపడటంతో పాటు రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారతాయని అధికారులు వివరించారు. అలాగే బంజరు భూములు, కొండ ప్రాంతాలు, పోరంబోకు భూములను ఈ పద్ధతి ద్వారా సాగులోకి తీసుకురావచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీడీవో రామారావు, ఆర్ఐ నెలకోటప్ప, ఎఫ్‌పిఓ సిఇఒ దేవరాజు, ఏఇఒ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు. అందరూ కలిసి రైతులకు ఈ పద్ధతుల ప్రాముఖ్యతను వివరించి, వర్షాభావ పరిస్థితుల్లో పశువులకు మేత సమస్యను తగ్గించడమే కాకుండా రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా మార్గదర్శకాలు ఇచ్చారు. రైతులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విత్తన పెల్లెటైజేషన్ మరియు ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతులు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, భవిష్యత్తులో ఈ విధానాలను అనుసరించి పంటల నష్టాన్ని తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.

# రూ.20 నోటుపై రాసిన కోరికతో అధికారులు, భక్తులు ఆశ్చర్యం



బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, అనంతపురం, జూన్ 19: ఆత్మకూరు మండలం పరిధిలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఇటీవల హుండీ లెక్కింపు జరిగింది. భక్తులు సమర్పించిన కానుకలతో పాటు ఒక రూ.20 నోటుపై రాసిన కోరిక అందరినీ విస్మయపరిచింది. ఆ నోటుపై "స్వామీ.. మా అత్త వేధింపులు భరించలేకపోతున్నాను. ఆమె త్వరగా చనిపోయేలా చూడు" అని రాసి ఉండటంతో అధికారులు, భక్తులు ముక్కున వేలేసుకున్నారు. సాధారణంగా భక్తులు ఆరోగ్యం, సంపద, శాంతి, సంతానం వంటి శుభకోరికలు కోరుతారు. కానీ ఇలాంటి కోరిక మాత్రం అరుదుగా వెలుగుచూసింది. ఈ సంఘటనను అధికారులు ఒక వినూత్న ఉదాహరణగా భావిస్తూ, కుటుంబ సంబంధాల్లోని సమస్యలు ఎంత తీవ్రంగా ఉంటాయో ఇది ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. భక్తి స్థలాల్లో కూడా వ్యక్తులు తమ వ్యక్తిగత బాధలను, కోపాన్ని, నిరాశను వ్యక్తపరచడానికి ప్రయత్నిస్తారన్నది ఈ ఉదాహరణ ద్వారా స్పష్టమవుతోంది. అత్త--కోడళ్ళ మధ్య తలెత్తే విభేదాలు, కుటుంబంలో కలహాలు, మానసిక ఒత్తిడి ఎంతగా పెరుగుతాయో ఈ సంఘటన చూపిస్తుంది. భక్తి, ఆధ్యాత్మికత మనసుకు శాంతి ఇవ్వడానికి ఉపయోగపడాలి. కానీ కొన్నిసార్లు మనసులోని బాధలు, కోపం కూడా అదే మార్గంలో బయటపడతాయి. ఇలాంటి సంఘటనలు అరుదుగా వెలుగుచూస్తాయి. సాధారణంగా భక్తులు దేవుని వద్ద శుభకోరికలు మాత్రమే కోరుతారు. కానీ ఈ సంఘటన భక్తి స్థలాల్లో కూడా వ్యక్తిగత సమస్యలు, కుటుంబ విభేదాలు ప్రతిబింబిస్తాయని మరోసారి నిరూపించింది.

# చంద్రబాబు సుపరిపాలనతో అభివృద్ధి.. సంక్షేమం

: సీఎం చంద్రబాబు నాయకత్వంతో 23 లక్షల కోట్ల పెట్టుబడులు
: ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె







బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, అనంతపురం, జూన్ 19: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనతో రాష్ట్రంలో అభివృద్ధి.. ప్రజా సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి సాయి ఆరామంలో శుక్రవారం కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ ఘణంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం 95 శాతం అమలు చేసిందన్నారు. ఈరోజు విజయోత్సవ సభను అశేష కార్యకర్తలతో జరుపుకోవడం ఎంతో చాలా ఆనందంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాం పూర్తిగా అక్రమాలు , అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులతోనే ముగిసిపోయిందని ఎమ్మెల్యే పల్లె పలు విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం లో తల్లికి వందనం పథకం ద్వారా ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లి ఖాతాలో రూ. 13 వేలు జమ చేశాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశారని గుర్తు చేశారు. మనందరికీ తాత ముత్తాతలు కాలం నుంచి వచ్చింది ఆస్తి మనం కష్టపడి సంపాదించుకున్న ఆస్తి అన్ని కూడా తాకట్టు పెట్టి ప్రజల సొమ్ము గవర్నమెంట్ స్థలాలు, బిల్డింగ్స్ అన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తీసుకురావడం జరిగిందన్నారు. ల్యాండ్ రీసెర్వే కోసం జగన్ రెడ్డి ప్రభుత్వం రూ.760 కోట్ల రూపాయలతో ఖర్చుతో మైలు రాళ్లు, ప్రజల సొమ్మును ఎంతో దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో డాక్టర్ సుధాకర్ పై తన డ్యూటీ కరెక్టుగా చేసుకోవడానికి ఒక మాస్క్ అడిగితే ఆయనను కూడా వదిలిపెట్టకుండా ఆయనకి సస్పెన్షన్ ఆర్డర్ తీసుకురావడం జరిగిందన్నారు. పుట్టపర్తి నియోజవర్గంలో యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు కోసం కేవలం 36 రోజుల్లో భూసేకరణ చేపట్టి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డి తెలిపారు. ఆమడగూరు మండలంలో సోలార్ ప్రాజెక్ట్ కు లక్షా51 వేల 300 వందల కోట్లతో ఏర్పాటుకు క్లియరెన్స్ వచ్చేయన్నారు. నియోజకవర్గంలో సుమారు లక్ష 50 వేల కోట్లకు పైగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. నియోజవర్గంలో సుమారు 14 కోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. 28 కోట్లతో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 3000 పెన్షన్లు రూ.4వేలకు పెంచామని తెలిపారు. ఇది సాధారణ విషయం కాదన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున అత్యధిక పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. మహిళలకు తగిన గౌరవం ఇవ్వాలని ఉద్దేశంతో టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని గుర్తు చేశారు. ప్రభుత్వ సంస్థల్లో ప్రభుత్వ రంగ సంస్థల్లో స్థానిక సంస్థల్లో 33% రిజర్వేషన్ నాయకుడు ఎన్టీ రామారావు కొనియాడారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించి సంక్షేమ పథకాలు మహిళల పేరు మీద అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కష్టకాలంలో రూ. 260 కోట్లు 193 చెరువులు , 2 రిజర్వాయర్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలిపారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఆధునికరణ 500 కోట్లు ఖర్చు పెడుతున్నాం. నియోజకవర్గంలోని ఆమడగూరు మండలంలో 30వేల ఎకరాల్లో ఈ దేశములోనే అతిపెద్ద సోలార్ ప్రాజెక్ట్ ను ఐదువేల మెగావాట్ల సామర్థ్యంతో అతి త్వరలో ప్రారంభించబోతున్నామని సందర్భంగా గుర్తు చేస్తున్నారు. గత వైసిపి హయంలో ఒక్క అభివృద్ధి లేదన్నారు. ప్రజలను నిలువునా మోసం చేశారు .వైసిపి ప్రభుత్వం లో పుట్టపర్తి లో ఎంతోమంది బిల్డర్లను రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి దోపిడీ చేశారు .కానీ మనం ఎప్పుడూ కూడా ప్రజలు ఇబ్బంది పెట్టి ఆలోచన ఎప్పుడు చేయలేదు . అదేవిధంగా వైసీపీ హయంలో శ్రీధర్ రెడ్డి ఎంతోమంది టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా తనపై 23 కేసులు పెట్టారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఈనెల 25 నుంచి సుమారు 45 రోజుల పాటు నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు జరిగిన మేలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తెలియజేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈనెల 20న శనివారం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు ఖాతాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ. 7000 రూపాయలు రైతులకు ఖాతాలో నిధులు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి, మైనరు ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, బిజెపి నాయకులు సుదర్శన్, యువతేజ, టిడిపి మండల కన్వీనర్లు శెట్టివారి జయచంద్ర, బోయ రామాంజనేయులు, విజయ్కుమార్, మల్ రెడ్డి, మైలే శంకర్, శ్రీనివాసులు, రామకృష్ణ,, గోపాల్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ప్రేమానాథ్ రెడ్డి, డైరెక్టర్లు నిజాం కంచి, సురేష్, కిలారి శ్రీనాథ్ , మణి మాల, సాగునీటి సంఘం పాలకవర్గ సభ్యులు నియోజకవర్గం లోని క్లస్టర్ ఇంచార్జీలు బూత్ కన్వీనర్లు కో కన్వీనర్లు గ్రామ కమిటీ అధ్యక్షులు కూటమి పార్టీల బిజెపి జనసేన టిడిపి కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంప్రూవ్ మెంట్లో సాయి శ్రీచైతన్య కళాశాల విద్యార్థుల విజయభేరీ



పలమనేరు,పెన్ పవర్, జూన్ 19 : ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో ఎంవీఆర్ సాయిశ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మ్రోగించారు. గంగవరంమండలంలోని సాయినగర్ నందున్న సాయి శ్రీచైతన్య జూనియర్ కలాశాల విద్యార్థులు ఇంపూవ్మెంట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని ఎంవీఆర్ విద్యాసంస్థల అధినేత ఎంవీఆర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇంటర్ ఎంపీసీ గ్రూపు నందు దీపిక 470 మార్కులకు గాను 467మార్కులు, దీప 463,శ్రీనిది 462, దీక్షిత 462,మోక్షజ్ఞ 462 మార్కులు,బైపీసీ నందు భావన 447 మార్కులు, సాయిగణేశ్ 444,ఎంఈసి నందు పల్లవి 492 మార్కులు,జాహ్నవి 489 మార్కులు, సుమన్య 488,సీఈసీ నందు మౌనిక 490, మార్కులు,ధనలక్ష్మి 489 మార్కులు,సుమ 486 మార్కులు,సెకండ్ ఇయర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు దేవిశ్రీ 990మార్కులు, తరుణ్ 988 మార్కులు,బైపీసీ నందు హారికారెడ్డి 988 మార్కులు,ఇక్రా 985, తౌఫిక్ 984,సీఈసీ నందు మౌనిష 977 మార్కులు,మరియు ఎమ్ఈసీ నందు కీర్తి 962 మార్కులతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందని కళాశాల కరస్పాండెంట్ ఎంవీఆర్ రెడ్డి, ప్రిన్సిపల్ లక్ష్మిసుధ అన్నారు.మరియు అధ్యాపక బృందం అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇందులో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# డిగ్రీపరీక్షా పలితాల్లో ముందున్న శ్రీవాణి,పద్మావతి విద్యార్థులు



పలమనేరు,పెన్ పవర్, జూన్ 19 : 2025 డిసెంబరులో జరిగిన డిగ్రీ తృతీయ సంవత్సరం ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో పట్టణానికి సమీపం లోని శ్రీవాణి, పద్మావతి డిగ్రీకళాశాలల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని కళాశాల కరెస్పాండెంట్ కె.కృష్ణమూర్తిరెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో బిఎస్సి కంప్యూటర్ అప్లికేషన్స్ గ్రూప్ నుండి ఆఫ్రిన్ 90శాతం,చందన 87శాతం,బీసీఏ గ్రూపు నుండి సి.హేమావతి 87శాతం, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ నుండి మౌనిక 93శాతం,అంజలి 90శాతం, బిఎస్సి హార్టికల్చర్ నుండి చిలకమ్మ 91శాతం,స్టెఫీ 90శాతం సాధించారని తెలిపారు.అదేవిధంగా ఈ ఫలితాలలో కళాశాల నుండి డిస్టెన్స్ 95 మందికి,ప్రథమ శ్రేణిలో 37మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఇంతటి విజయానికి కారకులైనటు వంటి అధ్యాపక బృందాన్ని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సి.పి.శ్రీవాణి అభినందించారు.

# అత్యుత్తమ ఫలితాల్లో ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థులు



పలమనేరు,పెన్ పవర్, జూన్ 19, జూనియర్ కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఎన్నడూ లేని విధంగా ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అత్యుత్తమ మార్కులు మరియు టౌన్ టాపర్గా విజయం సాధించారు.సిఇసి గ్రూప్ నందు రాష్ట్ర అత్యుత్తమ మార్కులు మరియు టౌన్ టాపర్గా నిలిచిన గీత 500 మార్కులకు గాను 495 మార్కులు సాధించారు. ఇమ్రాన్ బాషా 500 మార్కులకు 486, లావణ్య 482 మార్కులు,ఎంపీసీ గ్రూప్ నందు జోష్న 470కు గాను 461 మార్కులు సాధించారు. ఇలా రాష్ట్ర ర్యాంకులు సాధించి ఈ అద్భుత విజయానికి విద్యార్థుల పట్టుదల మరియు తల్లిదండ్రులతో పాటు అధ్యాపకుల కృషి ప్రత్యేక కారణంగా చెప్పవచ్చు.ఇలా ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులను, ఇటువంటి స్టేట్ ర్యాంకులు ఎన్నో సాధిస్తామని ముఖ్యంగా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నందు ర్యాంకులు సాధిస్తామని విద్యార్థులతో బాటు కళాశాల చైర్మన్ ఇంటి మనోహర్ నాయుడు, డైరెక్టర్ శ్రీ హర్ష,ఇంచార్జి శివశంకర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ మహేంద్ర మరియు కే.సి.రెడ్డి,రెడ్డప్ప తెలిపారు.


# ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో మదర్ థెరిసా కళాశాల ప్రభంజనం



పలమనేరు,పెన్ పవర్, జూన్ 19:2026 జూన్ 18వ తేదీన విడుదలైన ఎస్వీ యూనివర్సిటీ మూడవ సంవత్సరం ఐదవ సెమిస్టర్ ఫలితాలలో గంగవరం మండలం లోని మదర్ థెరిసా కళాశాల విధ్యార్థులు బీకాం నందు చందన 9.07, అభిషేక్ 8.93,లోకేష్ 8.86,బీసీఏ నందు చందనా 8.95,సంధ్య 8.88,మేఘన 8.82, హేమలత 8.78,రుచిత 8.77,బీబీయే నందు పూజిత 8.94,డింపుల్ 8.76,లోచనరెడ్డి 8.75, బీఎస్సీ నందు యాస్మిన్ 8.39 ఎస్.జి.పి.ఏ సాధించి కళాశాల స్థాయిలో టాపర్స్ గా నిలిచారు. బీసీఏ,బీబీఏ, బీకాం,బిఎస్పీ నందు 300 డిస్టింగ్షన్లు,130 ప్రథమశ్రేణి నందు ఉత్తీర్ణులైనారని కళాశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు తెలిపారు.ఈ విజయానికి కారకులైన విధ్యార్థినీ విద్యార్థులను మరియు ఆధ్యాపకులను కరెస్పాండెంట్ రవీంద్రబాబు,ఛైర్మన్ సునీల్ మరియు అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డిలు అభినందించారు.


# ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో నేడు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




గోకవరం, పెన్ పవర్, జూన్ 19: ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ 2022--2026 బ్యాచ్ విద్యార్థుల కోసం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను జూన్ 20న శ్రీ గోపికృష్ణ గార్డెన్స్, గోకవరంలో ఘనంగా నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.నాలుగు సంవత్సరాల పాటు కృషి చేసి ఫార్మసీ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థుల విజయాన్ని గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారిక కన్వొకేషన్ ప్రక్రియ పెండింగ్‌లో ఉన్నప్పటికీ, విద్యార్థులలో ఉత్సాహాన్ని పెంపొందించేందుకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎం. నిరంజన్ బాబు, డాక్టర్ ఎస్.ఎల్.ఎన్. ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అలాగే ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ కనకరాజు, సెక్రటరీ డాక్టర్ నాగమణి, డైరెక్టర్లు డాక్టర్ హారిక, కే. సంతోష్, డాక్టర్ ప్రవల్లిక, ఏ. సంతోష్ పాల్గొననున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు గత నాలుగు రోజులుగా కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు తెలిపారు. వేడుక విజయవంతం చేసేందుకు అధ్యాపకులు, విద్యార్థుల బృందం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు వైస్ ప్రిన్సిపాల్ సుజిని వెల్లడించారు.

# చవటకండ్రిగ ప్రజల త్రాగునీటి సమస్యను తీర్చండి -తాళ్ళ రెడ్డి






పెళ్లకూరు, పెన్ పవర్, జూన్ 19 పెళ్ళకూరు మండలంలోని పునబాక పంచాయతీ పరిధిలో ఉన్న చవటకండ్రిగ గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను పరిష్కరించమని కోరుతూ నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ భవన్ నందు సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పునబాక గ్రామానికి చెందిన పెళ్ళకూరు మండల జనసేన నాయకుడు తాళ్ళ రెడ్డి శ్రీనివాస్ పునబాక పంచాయతీలో గల చవట కండ్రిగ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందిని నాయుడుపేట అంబేద్కర్ భవనం నందు జరిగిన ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ కి వినతి పత్రం ఇస్తూ ప్రజలు ఎన్నో ఏళ్లుగా త్రాగునీటి కోసం కిలోమీటర్ పైగా నడిచి వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తుందని గ్రామానికి వాటర్ ట్యాంక్ ధ్వారా శాశ్వతమైన పరిష్కారం తీర్చమని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సంబంధించిన అధికారులకి సమస్యను వీలైనంత తొందరగా పూర్తిచేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్త-నెలవల ప్రసాద్ యాదవ్ కుటుంబానికి అండగా - NRI పేరం వెంకట్ తేజ



పెళ్లకూరు, పెన్ పవర్, జూన్ 19 పెళ్లకూరు మండలం, కానూరుగ్రామానికి చెందిన నెలవల ప్రసాద్ గత ఏప్రిల్ నెలలో ఆకస్మిక మరణం చెందిన విషయం తెలిసిందే! అదే రోజు పెళ్లకూరు గ్రామానికి చెందిన పేరం మధుసూదన్ నాయుడు కుమారుడు పేరం వెంకట తేజ నాయుడు( NRI - USA) నెలవల ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటామని తెలపడం తెలిపారు. ఆ కుటుంబానికి ఇచ్చిన భరోసా నిలబెట్టుకుంటూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులి ప్రవేశపెట్టిన P4విధానంతో ఈరోజు వారి కుమారుడు నెలవల సాద్విక్ ని నాయుడుపేట లోని శ్రీ వేమ పాఠశాల నందు చేర్పించి, ఈ సంవత్సరం కి అయ్యే స్కూల్ ఫీజు, పుస్తకాలు, బ్యాగులు, యూనిఫామ్, అన్నీ కూడా తీసి ఇచ్చి ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటావని భరోసా ఇచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలకు శ్రీసిటీ చేయూత

## - రూ.43 లక్షలతో విద్యా వసతుల కల్పన
## - పరిశ్రమల ప్రతినిధులచే అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు



శ్రీసిటీ పెన్ పవర్,జూన్ 19 శ్రీసిటీ ఫౌండేషన్ సమన్వయంతో శ్రీసిటీలోని చార్ట్ వీఆర్వీ, పార్ట్నన్ ప్యాకేజింగ్, బెర్జిన్ పైప్స్ పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్సార్) కార్యక్రమాల కింద సుమారు రూ.43 లక్షల వ్యయంతో నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆయా సంస్థల ప్రతినిధులు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా, పారిశుధ్య, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి.

బత్తలవల్లం జెడ్పి హైస్కూల్‌లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి..

వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న బాలురు, బాలికల మరుగుదొడ్ల నిర్మాణ పనులను చార్ట్ వీఆర్వీ పరిశ్రమ రూ.12 లక్షల వ్యయంతో పూర్తి చేసింది. ఈ వసతులను చార్ట్ వీఆర్వీ డైరెక్టర్ (మ్యానుఫ్యాక్చరింగ్) ప్రసంజిత్ చటోపాధ్యాయ, శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్సార్) నిరీషా సన్నారెడ్డి ప్రారంభించారు.

వరదయ్యపాలెం జెడ్పి హైస్కూల్‌లో త్రాగునీటి షెడ్, బాలికల మరుగుదొడ్లు..

శ్రీసిటీలోని పార్ట్నన్ ప్యాకేజింగ్ పరిశ్రమ రూ.18 లక్షల వ్యయంతో వరదయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల కోసం నూతన మరుగుదొడ్ల సముదాయం, త్రాగునీటి షెడ్ నిర్మించింది. ఈ సదుపాయాలను శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్సార్) నిరీషా సన్నారెడ్డి, పార్ట్నన్ ప్యాకేజింగ్ ప్రొడక్షన్ హెడ్ అభిజిత్ సమక్షంలో ప్లాంట్ హెడ్ రాహుల్ నెర్కర్ ప్రారంభించారు.

చెన్నవారిపాలెం పాఠశాలలో పలు విద్యా వసతులు..

వరదయ్యపాలెం మండలం చెన్నవారిపాలెం మోడల్ ప్రాథమిక పాఠశాలలో బెర్జిన్ పైప్స్ పరిశ్రమ సుమారు రూ.10 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టింది. ఇందులో భాగంగా రెండు తరగతి గదుల మరమ్మతులు పాటు పాఠశాలకు ప్రధాన ద్వారం ఏర్పాటు చేసింది. అలాగే ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టి, నిరుపయోగంగా ఉన్న వంటగదిని మరమ్మతు చేసి వినియోగానికి అనువుగా తీర్చిదిద్దింది. ఈ వసతులను శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్సార్) నిరీషా సన్నారెడ్డి, బెర్జిన్ కంపెనీ ప్రతినిధులు సతీష్ రామచంద్రన్, అల్తాఫ్ ప్రారంభించారు.

మాదనపాలెం పాఠశాలలో సమావేశ మందిరం పూర్తి..

బెర్జిన్ పైప్స్ పరిశ్రమ చొరవతో మాదనపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న సమావేశ మందిరం (మల్టీ పర్పస్ హాల్) నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఇందుకోసం సంస్థ సుమారు రూ.3 లక్షలు వ్యయం చేసింది. ఈ వసతి విద్యార్థుల విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడనుంది. దీనిని కూడా కంపెనీ ప్రతినిధులు లాంచనంగా ప్రారంభించారు.

విద్యాభివృద్ధికి పరిశ్రమల భాగస్వామ్యం ప్రశంసనీయం..

ఈ సందర్భంగా శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్సార్) నిరీషా సన్నారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పరిశ్రమల సీఎస్సార్ చర్యలను అభినందించారు. కొత్తగా ఏర్పాటు చేసిన వసతులను విద్యార్థులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీసిటీ ప్రత్యేక చొరవతో పాటు పరిశ్రమల చురుకైన భాగస్వామ్యంతో ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

కాగా, తమ విద్యా సంస్థల్లో వివిధ విద్యా వసతుల కల్పన పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యలను గుర్తించి చేయూత అందించిన శ్రీసిటీ ఫౌండేషన్ మరియు శ్రీసిటీ పరిశ్రమల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పిఎంఎఫ్ఈ ద్వారా పొదుపు మహిళలకు స్వయం ఉపాది



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జూన్ 19. పిఎంఎఫ్ఈ ద్వారా పొదుపు మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెలుగు ఏపీఎం శ్రీధర్ అన్నారు. ఈ మేరకు బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పి ఎమ్ ఎఫ్ ఈ ద్వారా మహిళలకు పిండి మిల్లులు, మినీ రైస్ మిల్లులు, స్వీట్లు తయారు చేసే యంత్రాలు, చెకోడీలు తయారు చేసే యంత్రాలను సబ్సిడీ రూపంలో ఇస్తున్నామని తెలిపారు. దీనిని బ్యాంకర్స్ లాగిన్ కి పంపించాక వారి ద్వారా వీరి అకౌంటులకు సబ్సిడీ రూపంలో నగదు జమ చేస్తామని తెలిపారు. డిఆర్పి భానుచందర్ వీటికి అర్హులైన వారిని ఇంటర్వ్యూ ద్వారా ఎన్నుకుంటున్నారని తెలిపారు. తద్వారా మహిళలు స్వయంగా ఆర్థికంగా ఎదిగేందుకు ఇది ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. దీన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# మాడ వీధుల్లో పర్యటించిన అధికారులు, ధర్మకర్తల మండలి.

## రథోత్సవం భద్రత ముందస్తు చర్యలు ఏర్పాట్ల పై అధికారుల సమీక్ష






సింగరాయకొండ,పెన్ పవర్,జూన్ 19 బ్రహ్మోత్సవాల లో ప్రధాన ఘట్టం మాడవీధుల్లో రథోత్సవం సందర్భం గా భక్తులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం,అవాంఛనీయ సంఘటనలు, అడ్డంకులు లేకుండా చూసేందుకు దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు,కార్యనిర్వహణ అధికారి పాతకోట కృష్ణవేణి, తహసీల్దార్ ఎన్ వి బి రాజేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, విద్యుత్ అధికారి, టి డి పి నాయకులు, మోతకాపులు పాత సింగరాయకొండ మాడవీధుల్లో కలియ తిరిగారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో చోటు చేసుకున్న సంఘటన ల నేపథ్యం లో చేపట్టాల్సిన రక్షణ, బందోబస్తు, అవరోధాలు తొలగింపు, శాంతి భద్రతలు, రథోత్సవం జరిగే ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపి వేత వెంట వెంటనే పునరుద్ధరణ, రోడ్డు ఇరుపక్కల మట్టి తొలగింపు ఇతర అంశాల పై అధికారులు సమీక్షించారు. స్వచ్ఛ పాత సింగరాయకొండ కార్యక్రమం సందర్భంగా గ్రామం లో పర్యటించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదేశాల మేరకు వీధుల శుభ్రత, భద్రత, రోడ్డుకి ఇరువైపుల పేరుకు పోయిన ఒండ్రు మట్టి తొలగింపు పై చైర్మన్ దృష్టి పెట్టి చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులతో చర్చించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయం, కొండ పైన, కింద సాంస్కృతిక కార్యక్రమాలు, బండలగుడు పోటీలు, ఇతర ప్రాంతాల్లో ఎక్కడ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలు, వాహనాల రాక పోకల క్రమబద్ధీకరణ, పార్కింగ్ పై అధికారులు సమీక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు, పాత సింగరాయకొండ గ్రామ పంచాయతీ ప్రజలు, స్థానికులు, మోత కాపులు, సహకరించాలని అధికారులు కోరారు.


# నా పుట్టినరోజు కాదు, ప్రజా సమస్యలపై పోరాటం చేయండి

## కూటమి ప్రభుత్వాలపై మండిపడ్డ నాయకుడు గంటా అంజిబాబు:



బాపట్ల:( పెన్ పవర్) జూన్ 19 బాపట్ల దేశంలో శాంతి, భద్రతా విధానాలు కు చరమగీతం పాడి, పేద ప్రజలపై పెను భారాన్ని మోపుతూ, విలాసవంతమైన జీవితాన్ని జీవిస్తూ, రాజకీయాలు అంటేనే ద్వేషం కలిగేలా, నేటి ఎన్డీఏ విధానాలు ఉన్నాయని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట అంజిబాబు పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ ను కట్ చేసి బాపట్ల జిల్లా ప్రజలకు రాహుల్ గాంధీ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, గోల్డెన్ స్పూన్ తో జన్మించి, నేడు పేద ప్రజల మధ్య వారి సమస్యలపై ప్రభుత్వాలతో పోరాడుతూ, నా జన్మదినమును పురస్కరించుకొని వేడుకలు చేయవద్దు కానీ, నేటి ప్రధాని విధానాలను ఎండగట్టి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించిన నేత రాహుల్ గాంధీ అని గంట అంజిబాబు తెలిపారు. ...

# రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు సాధించిన అభివృద్ధి






బాపట్ల:( పెన్ పవర్) జూన్20 బాపట్ల అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పురోభివృద్ధిలోకి తీసుకువెళ్తుందని జిల్లా ఇంచార్జి మంత్రి, సమాచార పౌర సంబంధాల, రాష్ట్ర గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలపై "రెండేళ్ల నమ్మకం" పేరుతో బాపట్ల పట్టణం తూర్పు సత్రం మైదానంలో జిల్లా యంత్రాంగం శుక్రవారం నిర్వహించిన విజయోత్సవ సభ జయప్రదంగా సాగింది. రెండేళ్ల పాలనలో జిల్లా ప్రగతి నివేదికను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ప్రకటించడంతో ప్రజల కరతాల ధ్వనులు, ఈలలు, కేరింతలతో ప్రాంగణమంతా మార్మోగింది. హర్షధ్వానాలతో ప్రభుత్వానికి ప్రజలు అభినందనలు తెలిపారు. అభివృద్ధిని చాటుతూ ఆయా పథకాలపై అవగాహన కల్పించేలా ఏర్పాటుచేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంక్షేమ పథకాల అమలు తీరుపై చైతన్య పరుస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆహుతులను, ప్రజలను ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ పథకాలు పొందిన మల్లేశ్వరి, రమ్య సరస్వతి, పద్మజలు సాధించిన ప్రగతిని వివరించారు. ప్రభుత్వ సహాయంతోనే పేదరికాన్ని అధిగమించి, మరి కొంతమందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం డి ఆర్ డి ఏ సెర్ప్ ద్వారా 1,05,015 మంది డ్వాక్రా మహిళలకు రూ.195 కోట్ల రుణాలు, మెప్మా ద్వారా 1,837 మంది డ్వాక్రా మహిళలకు రూ.34.13 కోట్లు, తదితర యూనిట్లను ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మహిళా సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని మంత్రి పార్థసారథి చెప్పారు. మన పిల్లలకు గౌరవప్రదమైన మంచి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పెట్టుబడులను ఆహ్వానిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే మహిళా సాధికారత సాధ్యమన్నారు. చేస్తున్న ప్రతి నిర్ణయం, ఆలోచనలన్ని సాధికారత దిశగా నడిపిస్తున్నాయన్నారు. లింగ వివక్షత అరికట్టడానికి మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని వివరించారు. స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు రూ.కోట్లు ఖర్చులు మిగిల్చామన్నారు. రాష్ట్రంలో కోట్లాదిమంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు. పురుషులతో సమానంగా మహిళలకు హక్కులు కల్పిస్తూ పాఠ్యాంశాలలోనే ఈ విషయాన్ని పొందుపరుస్తున్నట్లు చెప్పారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణగా నిలిచిందని మంత్రి పార్థసారథి చెప్పారు. ఎన్నో కట్టుబాట్లు, లింగ వివక్షత, అణిచివేతకు గురవుతున్న మహిళలకు సమాన హక్కులు కల్పించడానికి ఆనాటి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తుచేశారు. మహిళలను లక్ష అధికారులు, వ్యాపారవేత్తలను చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మీ ఓటు చాలా విలువైనది, మీరు వేసిన ఓటుకు ఐదేళ్లు మీ జీవితాన్ని ప్రభావితం చేస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మహిళల సమానత్వం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు.ప్రజలు సుభిక్షంగా, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని కుటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రజల వికాసం, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం ముందుకు పయనిస్తుందన్నారు. కేంద్రంలో 12 ఏళ్ల మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో రెండేళ్లుగా సాగుతున్న నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని వివరించారు. రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ఎన్నో భూ చేశాం... పకడ్బందీగా రీ సర్వే తో 14 భద్రత ప్రమాణాలతో రాజముద్ర వేసి పాస్ పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. ప్రజల నమ్మకాన్ని పదిలంగా ఉంచామన్నారు. భావితరాలు బాగుండాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు రెండేళ్ల పాలనలోనే వస్తున్నాయని మంత్రి చెప్పారు. పెట్టుబడులకు అవసరమైన వనరులు ప్రభుత్వం సమకూరుస్తున్నట్లు తెలిపారు. సూర్యలంక బీచ్ అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి కానుందన్నారు. ఇక్కడకు పెట్టుబడిదారులు వస్తున్నారని అవసరమైన వనరులు సమకూర్చడానికి యంత్రంగా సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం, అందుకు అనుగుణంగా యంత్రాంగం పని చేస్తుందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగిస్తోందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, ప్యానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధానమంత్రి మోదీ పాలనలో ప్రపంచ దేశాల్లోనే భారత నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. బాపట్ల జిల్లాలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.12 వేల కోట్లు కేంద్ర నిధులు మంజూరు అయ్యాయని, మరో రూ.6000 కోట్లు జాతీయ రహదారులకు కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఇంటి నుంచి లక్షాధికారులు రావాలని ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. బాపట్ల జిల్లా పురోభివృద్ధిలో పయనిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జిల్లాలో గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై నివేదించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో పాలన సాగిస్తున్నాయని శాసనమండలి సభ్యులు బిటి నాయుడు చెప్పారు. ప్రజలు సుభిక్షంగా ఉన్నారని వివరించారు. మహిళ సాధికారత సాధన దిశగా ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత చెప్పారు. రెండేళ్ల సుపరిపాలనలో ప్రజల్లో నమ్మకం సాధించిందన్నారు. యువతకు విద్య అవకాశాలను కల్పిస్తూ ఉపాధి మార్గాలను మెరుగుపరుస్తుందన్నారు. ముఖ్యంగా మహిళల్లో చైతన్యం, ఆర్థిక పురోభివృద్ధి వైపు పయనించేలా కృషి చేస్తుందన్నారు. పర్యాటక రంగంగా బాపట్ల, చీరాల పట్టణాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూటమితో దేశం, రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకు వెళ్తున్నాయని చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులతో సహకారం అందిస్తుందన్నారు. తద్వారా అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం, జిల్లా సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. పెట్టుబడిదారుల ఆహ్వానంతో రాష్ట్రంలో ఎన్నో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. కొత్త అవకాశాలను యువత అందిపుచ్చుకుని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. కూటమి పాలనతో సాగునీటి సంఘాలు జీవం పోసుకున్నాయన్నారు. తద్వారా వ్యవసాయ రంగం గాడిలో పడిందని, సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సమర్ధంగా అమలు చేస్తుందన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని వివరించారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు చెప్పారు. పొదుపు మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదుగుతున్నారని వివరించారు. మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజల సహకారంతోనే రాష్ట్రం అభివృద్ధి పట్టాలపై పయనిస్తుందన్నారు. ఇలాంటి అభివృద్ధిని చర్చించుకునే దిశగా వేడుకలు జరపడం సంతోషదాయకమన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. రాష్ట్రంలో 1.50 కోట్ల మందిని పారిశ్రామికవేత్తలను చేయాలనే యజ్ఞంతో పాలన సాగిస్తున్నారని చెప్పారు. కుటుంబం బాగుంటే గ్రామం బాగుంటుంది. అలాగే గ్రామం బాగుంటే పట్టణం, మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం బాగుంటుందని ఉన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి చక్కని పాలన అందిస్తున్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ గా నిలపడానికి సీఎం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంతో సుపరిపాలన దిశగా రాష్ట్రంలో కొత్త చరిత్రను సృష్టించి ప్రజా రంజిత పాలన సాగిస్తున్నారన్నారు. రెండేళ్లలో ప్రజల నమ్మకాన్ని పదిలంగా ఉంచామన్నారు. ప్రజల నమ్మకం సంక్షేమం భద్రత అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని జిల్లా ఎస్పీ ఉ మామహేశ్వర్ తె...

# సి సి.రోడ్డు ఆధునీకరణపై సమీక్ష

భట్టిప్రోలు, పెన్ పవర్ (జూన్19) మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామం నందలి తంగిరాల వారి వీధి-2, ఆధునికరించటంపై ఆ ప్రాంత ప్రజలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తో శుక్రవారం సమీక్ష నిర్వహించారు.గత 20 సంవత్సరాల క్రితం 80 మీటర్ల నిడివిగల ఈ రోడ్డు నిర్మాణం జరిగిందని,ప్రస్తుత పరిస్థితుల్లో రోడ్డు బాగా పల్లంగా ఉండి మురుగునీటికి ఆలవాలమైనదని ఆ ప్రాంత ప్రజలు సాయిబాబాకు వివరించారు.దీనిపై స్పందించిన సాయిబాబా ఈ విషయాన్ని మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు గారితో చర్చించి నిధులు మంజూరుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ఆనందబాబు సూచనల ప్రకారం రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో చర్చించి



రోడ్డు పునర్నిర్మాణానికి శ్రీకారం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ సమీక్షలో ఆప్రాంత మహిళలు, పాల్గొన్నారు.

# జిల్లాలో 29 శాఖల ద్వారా 42 పథకాలు





బాపట్ల :(పెన్ పవర్ )జూన్ 19 బాపట్ల:రెండేళ్లుగా జిల్లాలో 29 శాఖల ద్వారా 42 పథకాలు ద్వారా మహిళల లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా కేంద్రం తూర్పు సత్రం మైదానం నందు కూటమి ప్రభుత్వం నిర్వహించి 2 ఏళ్లు పాలన- నమ్మకం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్,యంపి,ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు తో కలసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూగత రెండేళ్లుగా జిల్లాలో 29 శాఖల ద్వారా 42 పథకాలు ద్వారా మహిళల లబ్ధిదారులకు రూ.6,801.8కోట్లు విలువైన లాభాన్ని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఉన్న మహిళల లబ్ధిదారులకి ఇవ్వడం జరిగిందన్నారు. కాబట్టి ఈరోజు బాపట్ల జిల్లాలో ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రత్యేకంగా రెవెన్యూ అండ్ ల్యాండ్ రికార్డ్స్ చూస్తే రీ సర్వేలో భాగంగా 1,2927 మహిళా రైతులకి లాభం, అలాగే హార్టికల్చర్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ లో తల్లికి వందనం ఇలాంటి కార్యక్రమాన్ని కూడా ముందు పెట్టాము,మత్స్య శాఖ ద్వారా ప్రధానమంత్రి మత్స్యకార సంపద యోజన కావచ్చు, డిఆర్డిఏ లో వివిధ రకాల పెన్షన్స్ జిల్లాలో ఇవ్వడం జరిగిందన్నారు. టాప్ 3 శాఖలు (లబ్ధిదారుల సంఖ్య ఆధారంగా) మహిళలకు అత్యంత భారీ స్థాయిలో సేవలందించిన మొదటి మూడు పథకాలు/శాఖలు: ఏపీఎస్ఆర్టీసీ (APSRTC – స్త్రీ శక్తి పథకం)

మొత్తం లబ్ధిదారులు 1,53,74,278 మందికి

ఖర్చు చేసిన నిధులు రూ. 57.39 కోట్లు,పౌరసరఫరాల శాఖ (దీపం-II)మొత్తం లబ్ధిదారులు: 9,72,155 మంది

ఖర్చు చేసిన నిధులు రూ. 82.81 కోట్లు,డ్వామా (ఐజొపీూ – ఉపాధి హామీ పథకం మొత్తం లబ్ధిదారులు 3,19,474 మందికి ఖర్చు చేసిన నిధులు రూ. 169.23 కోట్లు,

అత్యధిక నిధులు కేటాయించిన టాప్ 3 విభాగాలు ఆర్థిక సహాయం ఆధారంగా

మహిళల ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి కోసం అత్యధికంగా నిధులు వెచ్చించిన విభాగాలు:

ాజు౹ా-ఐ=ఐూ (సెర్ప్)

బ్యాంక్ లింకేజీ, పెన్షన్లు, స్త్రీనిధి, ఉన్నతి వంటి వివిధ రకాల జీవనోపాధి పథకాల ద్వారా ఈ విభాగం నుండి అత్యధికంగా రూ. 5,200 కోట్లకు పైగానిధులు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.

లీడ్ బ్యాంక్ (ముద్రా పథకం) ద్వారామొత్తం నిధుల రూ. 265.18 కోట్లు (28,393 మంది లబ్ధిదారులకు).

డ్వామా ఉపాది హామీ పథకం)

మొత్తం నిధులు రూ. 169.23 కోట్లు ఇవ్వడం జరిగుందన్నారు.

ముఖ్యమైన సంక్షేమ మరియు విద్యా పథకాలు,మహిళల భద్రత, విద్య, ఆరోగ్య రక్షణకు సంబంధించిన కీలక గణాంకాలు:

తల్లికి వందనం (పాఠశాల విద్య)1,66,212 మంది తల్లులకు రూ. 355.77 కోట్ల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.తల్లికి వందనం (ఇంటర్మీడియట్ విద్య) 44,347 మంది విద్యార్థినులకు రూ. 66.51 కోట్లు కేటాయించారు.

ఎన్టీఆర్ వైద్యసేవ (ద్వితీయ శ్రేణి ఆరోగ్యం) 6,519 మంది మహిళలు ఉచిత వైద్య సేవలు పొందారు.సాంఘిక సంక్షేమ శాఖ (వసతి గృహాలు ఉ స్కాలర్‌షిప్‌లు)పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు మరియు హాస్టల్ వసతి ద్వారా 9,300 మందికి పైగా విద్యార్థినులు ప్రయోజనం పొందారు.

నైపుణ్యాభివృద్ధి (APSSDC) స్కిల్ హబ్‌లు, జాబ్ మేళాలు, మరియు పీఎం ఇంటర్న్‌షిప్ ద్వారా 12,000 మందికి పైగా మహిళలకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు లభించాయి.

మహిళా రక్షణ (పోలీస్ శాఖ) మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ (Sakthi App) ను మార్చి 2025 నుండి జూన్ 17, 2026 వరకు 1,04,437 మంది డౌన్లోడ్ చేసుకున్నారు.రీ-సర్వే ప్రాజెక్ట్ కింద 1,29,927 మంది మహిళా లబ్ధిదారులకు భూమి నోటిఫికేషన్/రికార్డుల ప్రక్రియ పూర్తయిందన్నారు.అంతకుముందు వివిధ శాఖలు ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి ల లబ్ధిదారులకు ఆటోలు ట్రాక్టర్లు మూడు చక్ర వాహనాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, ఎమ్మెల్సీలు పోతుల సునీత, బిటి నాయుడు,బాపట్లచీరాల, పర్చూరు, వేమూరు నియోజకవర్గాల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు ముద్దనూరు మాలకొండయ్య ఏలూరి సాంబశివరావు, పార్లమెంటు సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,రాష్ట్ర అగ్నికులక్షత్రియ చైర్మన్ చీలకపూడి పాపారావు,బి జె పి జిల్లాఅధ్యక్షులు మువ్వల

వెంకటరమణ, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ జి.కోటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

## మున్సిపల్ కమిషనర్ యం.హాసిని




బాపట్ల ( పెన్ పవర్) జూన్ 19 బాపట్ల పట్టణంలోని వార్డుల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిబిసి మెయిన్ రోడ్డులో ,యాదవపాలెం నందు ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని, చెత్తను తడి--పొడి వ్యర్థాలుగా మూలం వద్దే వేరు చేసే (సెగ్రిగేషన్) ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటి నుంచి ప్రతిరోజూ 100 శాతం చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు తడి--పొడి చెత్తను వేర్వేరుగా అందించే విధానంపై అవగాహన కల్పించాలని కమిషనర్ హాసిని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. చెత్త సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సేకరించిన వ్యర్థాలను నిబంధనల ప్రకారం వేరు చేసి శాస్త్రీయంగా నిర్వహించాలని ఆదేశించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుద్ధ్య కార్మికులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. ప్రజలు కూడా పురపాలక సంఘానికి సహకరించి చెత్తను రోడ్లపై వేయకుండా,

ఇంటి వద్దే తడి--పొడి వ్యర్థాలను వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని కమిషనర్ హాసిని విజ్ఞప్తి చేశారు.ఈ పర్యటనలో శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణా ,పారిశుద్ధ్య విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై ఏర్పాటు చేసింది స్టాల్స్ పరిశీలన





బాపట్ల :( పెన్ పవర్) జూన్19 బాపట్ల జిల్లా కేంద్రం,తూర్పు సత్రం మైదానం నందు రాష్ట్ర ప్రభుత్వం 2 ఏళ్ళు పాలన – నమ్మకం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో బాగంగా వివిధ శాఖలు సాధించిన అభివృద్ధి సంక్షేమాల పై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించిన అనంతరం ఈ రెండు సంవత్సరాలలో జిల్లాలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై ప్రసంగిస్తున్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, బాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఎమ్మెల్సీ పోతుల సునీత, స్థానిక శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ,వేమూరు నియోజకవర్గం శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి నక్క ఆనంద బాబు, చీరాల నియోజకవర్గం శాసన సభ్యులు మద్దులూరు మాల కొండయ్య , పర్చూరు నియోజకవర్గం శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కూటమి నాయుకులు తదితరులు పాల్గొననున్నారు.

## ఎస్‌కేబీఎం ప్రభుత్వ పాఠశాలలో రూ.65 లక్షల వ్యయంతో నిర్మించిన తరగతి గదులు,మంత్రి పెమ్మసాని ఎమ్మెల్యే గళ్ళా మాధవి





గుంటూరు, పెన్ పవర్, జూన్, 19, గుంటూరులోని ఎస్.కే.బీ.ఎం ప్రభుత్వ పాఠశాలలో రూ.65 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులు, డైనింగ్ హాల్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఢిల్లీ విహారయాత్రకు వెళ్లిన సందర్భంగా, భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను కలిసిన జ్ఞాపకాలను ప్రతిబింబించే ప్రత్యేక ఫోటో ఫ్రేమ్‌ను కేంద్రమంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. దీని వలన ఇతర విద్యార్థిని, విద్యార్థులకు ప్రేరణగా ఉండి, వారు కూడా పదవ తరగతిలో అదనపు మార్కులు సాధించటానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఎస్‌కేబీఎం పాఠశాల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని చేపట్టామని, విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యార్థుల సౌకర్యార్థం పీ4 (గ్రా4) విధానంలో ఐటీసీ సంస్థ రూ.20 లక్షల వ్యయంతో డైనింగ్ హాల్ నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలు, దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక వసతులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి ఉందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

## గుడివాడ అమర్‌నాథ్‌కు ఏపీ మహిళా కమిషన్ నోటీసులు





గుంటూరు,పెన్ పవర్, జూన్,19,హోంమంత్రి అనితపై చేసినఅనుచిత వ్యాఖ్యలపై సుమోటోగా కేసునమోదుజూన్ 24 ఉదయం11గంటలకుకమిషన్ఎదుటహాజరుకావాలని ఆదేశం విచారణకుహాజరై వివరణ, ఆధారాలు సమర్పించాలని సూచన నిర్ణీతగడువులో స్పందించకపోతే మహిళల ఫిర్యాదులు, వీడియో క్లిప్పింగ్స్ ఆధారంగా చర్యలు తీసుకుంటామన్న మహిళా కమిషన్

## హోంమంత్రి అనితపై వ్యాఖ్యలను సహించం మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు ఫిర్యాదు మహిళా ప్రతినిధులు

గుంటూరు, పెన్ పవర్, జూన్, 19, హోంమంత్రి అనితపై మాజీమంత్రి గుడివాడ అమర్ నాథ్ అనుచిత వ్యాఖ్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ తెలుగు మహిళా నాయకులు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజని కలిసి ఫిర్యాదు చేశారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆదేశాల మేరకు శుక్రవారం అమర్నాథ్ వ్యాఖ్యలు మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళల వ్యక్తిత్వం, రూపురేఖలు, వ్యక్తిగత అంశాలను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం సమాజానికి తప్పుడు సందేశాలు పంపుతుందని తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని రాయపాటి శైలజ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తిరువులూరి పద్మావతి, గుంటూరు మిర్చి యార్డు వైస్ చైర్మన్ బిట్రగుంట మల్లిక, గుంటూరు నగర మాజీ డిప్యూటీ మేయర్ షేక్ సజీల, మాజీ కార్పొరేటర్లు పోతురాజు సమత, ముప్పవరపు భారతి, వేముల జ్యోతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మహిళా మాజీ సెక్రెటరీ గుడిపల్లి




వాణి, వజ్జా లక్ష్మి, కందుకూరి కుమారి, షేక్ హసీనా, షేక్ దిల్షాద్, పర్వతం పద్మ, బత్తుల జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల వసతి గృహాలలో రెగ్యులర్ వార్డెన్, స్టాఫ్ నర్స్ సిబ్బంది లేక తీవ్ర ఇబ్బందులు వికలాంగుల సేవా సమితి షేక్. కాలేషా

విజయవాడ, పెన్ పవర్, జూన్, 19, ఆంధ్రప్రదేశ్ లో గత కొన్ని సంవత్సరాల నుండి దివ్యాంగుల వసతి గృహాలలో రెగ్యులర్ వార్డెన్, స్టాఫ్ నర్స్, వాచ్ మెన్, వాచ్ ఉమెన్ మరియు ఇతర సిబ్బంది లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గతంలో కూడా పలుమార్లు ఈ విషయాలను తమ కార్యాలయ దృష్టికి తీసుకువచ్చిన తమరు పట్టించుకో లేదు. దివ్యాంగుల వసతి గృహం లోని విద్యార్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి వారి సంక్షేమం మరియు అభివృద్ధికి కృషి చేస్తుంటే తమ కార్యాలయ అధికారుల వైఫల్యం వలన దివ్యాంగ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము

ఉదాహరణకు రాజధాని గుంటూరు జిల్లాలో ఉన్న వసతి గృహానికి రెగ్యులర్ వార్డెన్ లేరు. పక్కనే ఉన్న దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు పట్టించుకోవటం లేదు. ప్రకాశం జిల్లాలో గత ఏడు సంవత్సరాల నుండి రెగ్యులర్ వార్డెన్ లేరు. మూడు సంవత్సరాల నుండి స్టాఫ్ నర్స్ లేకపోవడంతో అక్కడ వారు పడుతున్న ఇబ్బందులను గతంలోనే తమ దృష్టికి తీసుకువచ్చిన తమరులి నిద్రావస్థలో ఉండటం వలన పట్టించుకోలేదు అనుకుంటున్నాము ఇప్పటికైనా రెగ్యులర్ వార్డెన్ మరియు స్టాఫ్ నర్స్ ఇతర సిబ్బందిని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. అలాగే ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, పల్నాడు, చిత్తూరు, కడప, అనంతపురం, నెల్లూరు జిల్లా లోని బాలికల వసతి గృహాలకు ఒకసారి ఆకస్మికంగా వెళ్లి అక్కడ ఉన్న విద్యార్థులు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో ఒకసారి పరిశీలించవలసిన బాధ్యత రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ దే ఎన్నిసార్లు విన్నవించుకున్నలి ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు ఇప్పటికైనా పై విషయాలను పట్టించుకోకపోతే



రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులు మరో ఉద్యమానికి శ్రీకారం చుడతారని సవినియంగా తెలియపరచుకుంటున్నాము తేదీ.10.11.2025 న Memo.no.C.3027289/2025లిప్రకారం రాష్ట్రంలోని పలు జిల్లాలకు సుమారు 43200000 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి సంక్షేమ వసతి గృహాలలోలి అవసరమయ్యే పనులను చేయమన్నారు బాగానే ఉంది కానీ అది ఎంతవరకు జరిగింది అనే పర్యవేక్షణ మాత్రం పట్టించుకోలేదు ఇప్పటికైనా దివ్యాంగుల పట్ల వివక్షత విడనాడి వసతి గృహాల పర్యవేక్షణను నిరంతరం చూడాలని కోరటం జరిగింది..

## స్కూలు బస్సులను రవాణా శాఖ అధికారులు విస్తృత తనిఖీలు భద్రతా ప్రమాణాలు పాటించండి రవాణా శాఖ సహకరించండి






బాపట్ల:( పెన్ పవర్) జూన్20 బాపట్ల పట్టణంలో స్కూళ్లు కాలేజీలు ప్రారంభం అయిన తర్వాత స్కూలు, కాలేజీలు సంబంధించిన బస్సులను జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి ఆదేశాలతో స్కూలు, కాలేజీ బస్సులను తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి రంగారావు ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు మాట్లాడుతూ బాపట్లలో కాలేజీ స్కూల్లో ప్రారంభం అయిన తర్వాత బస్సులు సరైన ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా సరైన పత్రాలుతో తిరుగుతున్నారా లేదా బస్సుల్లో ఉండవలసిన ఫస్ట్ ఎయిడ్ కిట్ సరిగ్గా ఉందా లేదా ఫైర్ సేఫ్టీ, అత్యవసర ద్వారం మొదలు వాటిని క్షుణంగా పరిశీలించి వారికి కావలసిన సూచన ఇవ్వడం జరిగిందని. సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి వాటిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

## బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి అందించే ఎన్యూమరేషన్ ఫారాలను, పూర్తిగా నింపి ఇవ్వాలి కమిషనర్ కె.మయూర్ అశోక్

గుంటూరు, పెన్ పవర్, జూన్, 19, గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియకు నగర ప్రజలు తగిన సమాచారం ఇచ్చి సహకరించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కె.మయూర్ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరుకు బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి అందించే ఎన్యూమరేషన్ ఫారాలను, పూర్తిగా నింపి ఇవ్వాలన్నారు. ఆయా ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్ఓలు డిజిటలైజేషన్ చేస్తారని తెలిపారు. శుక్రవారానికి గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మొత్తం 2,52,062, ఓటర్లలో 93,648 ఫారాలు పంపిణీ



చేయబడి (37.15%), 625 డిజిటలైజ్ చేయబడ్డాయని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 2,78,555 ఓటర్లలో 94,507 ఫారాలు పంపిణీ చేయబడి (33.93%), 581 డిజిటలైజ్ చేయబడ్డాయని తెలిపారు. ఓటర్లు తమ వివరాలను సరిచూసుకొని, ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓలకు త్వరితగతిన అందజేసి, సరైన, తప్పులులేని ఓటరు జాబితా తయారీకి ప్రతి ఓటరు సహకరించాలని కోరారు.

## కటారివారిపాలెంలో పేకాట శిబిరంపై పోలీసుల మెరుపు దాడి

### 14 మంది అరెస్ట్, రూ.1.82 లక్షల నగదు స్వాధీనం

### వేటపాలెం పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

బాపట్ల:( పెన్ పవర్ ) జూన్19 బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్,ఆదేశాల మేరకు, చీరాల డిఎస్పీ ఎం.డి.మోయిన్ సూచనలతో చీరాల రూరల్ సిఐ సుధాకర్ పర్యవేక్షణలో వేటపాలెం పోలీసులు జూదరుల ఆట కట్టించారు. వేటపాలెం మండలం చెల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని కటారివారిపాలెం గ్రామంలో గురువారం రాత్రి గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట శిబిరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో మొత్తం 14 మందిని అదుపులోకి తీసుకోగా, వారి వద్ద నుండి రూ.1,82,560/- నగదును స్వాధీనం చేసుకున్నారు.

కటారివారిపాలెం గ్రామంలోని ఒక ఇంట్లో కొందరు వ్యక్తులు చేరి పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. ఈ సమాచారంపై చీరాల రూరల్ సిఐ పర్యవేక్షణలో, వేటపాలెం ఎస్సై జనార్దన్ తన సిబ్బందితో కలిసి సదరు ఇంటిపై ఆకస్మికంగా దాడి చేశారు. పేకాట ఆడుతూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన 14 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్దనున్న నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులందరినీ వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేశారు.

పేకాట ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకుని, రూ.1,82,560/- నగదును స్వాధీనం చేసుకున్నా వేటపాలెం ఎస్సై జనార్ధన్ వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అభినందించారు. జిల్లా పరిధిలో పేకాట, కోడిపందాలు, మట్కా వంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. జూదం లాంటి వ్యసనాలు ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా నాశనం చేసి రోడ్డున పడేస్తున్నాయని, ఇలాంటి సామాజిక రుగ్మతలను సమాజం నుండి పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా గతంలో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై నిఘా ఉంచడం జరిగిందన్నారు.

అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడం చేసేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112, బాపట్ల జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నంబర్ 8333813228కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.




## బాపట్ల జిల్లా బాపట్ల టౌన్: యజ్ఞ హాస్పిటల్ లో రోబోటిక్ శస్త్రచికిత్స

బాపట్ల :( పెన్ పవర్లో) జూన్20 బాపట్ల లోని యజ్ఞ -- శ్రీకాంత్ వైద్యశాలలో ప్రతి నెల మూడో శుక్రవారం యశోద ఆస్పత్రి నిపుణులు ఓపీ సేవలు అందిస్తూ రోగులకు వైద్య సలహాలు, కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ వై. శ్రీమన్నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రోబోటిక్ శస్త్రచికిత్సలు, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి ఆధునిక వైద్య విధానాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ

చాలా మందికి శస్త్రచికిత్సల విషయంలో రోగుల్లో నొప్పి, ఎక్కువ రోజులు ఆస్పత్రిలో ఉండాల్సి వస్తుందనే భయం ఉంటుందని, అయితే రోబోటిక్,లాప్రొస్కోపిక్ సర్జరీలతో ఆ సమస్యలు గణనీయంగా తగ్గాయని నిపుణులు తెలిపారు. గతంలో శస్త్రచికిత్స అనంతరం రోగులు పది రోజుల వరకు ఆస్పత్రిలో ఉండాల్సి వచ్చేదని, ప్రస్తుతం చాలా సందర్భాల్లో మూడు నుంచి నాలుగు రోజుల్లోనే కోలుకుని సాధారణ



జీవనానికి తిరిగి వెళ్లగలుగుతున్నారని పేర్కొన్నారు. రోబోటిక్ సర్జరీల వల్ల రక్తస్రావం, ఇన్ఫెక్షన్లు, కండరాల నష్టం, ఇతర సంక్లిష్టతలు తగ్గుతాయని తెలిపారు. శరీరంలోని క్లిష్ట భాగాల్లో అత్యంత ఖచ్చితత్వంతో శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ఈ సాంకేతికత ఉపయోగపడుతుందన్నారు. దీంతో రోగి త్వరగా కోలుకోవడమే కాకుండా కుటుంబ సభ్యులపై పడే భారం కూడా తగ్గుతుందని వివరించారు. ప్రస్తుతం ఊబకాయం, అధిక ఒత్తిడి, హెపటైటిస్ వంటి కారణాల వల్ల కాలేయ వ్యాధులు పెరుగుతున్నాయని, చిన్న వయస్సు వారిలో కూడా కాలేయ వైఫల్య సమస్యలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధునిక వైద్య సాంకేతికతతో లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్రచికిత్సలు అత్యంత విజయవంతంగా నిర్వహించగలుగుతున్నామని తెలిపారు. అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెరగడం వల్ల అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం ఏర్పడుతోందని, ప్రభుత్వ ప్రోత్సాహంతో అవయవ దాన కార్యక్రమాలు విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. ట్రాన్స్‌ప్లాంటేషన్ ఖర్చుతో కూడుకున్నదైనా, రోగి దీర్ఘకాలిక ఆరోగ్యం, జీవన నాణ్యతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యజ్ఞ హాస్పటల్ అధినేత బెల్లంకొండ యజ్ఞ శ్రీకాంత్ మరియు యశోద హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో నిపుణులు వై శ్రీమన్నారాయణ మరియు అసిస్టెంట్ మేనేజర్ తిమోతి పాల్గొన్నారు.

# కాపు నేతల్లో కాక...

**రాజమండ్రి, జూన్ 19 పెన్ పవర్:** రాజకీయాల్లో కొంతమంది పనితీరుతో రాణిస్తారు. మరికొందరు సెంటిమెంట్ రాజకీయాలు నడిపి రాణిస్తారు. రెండో కోణంలో రాణించారు జగన్మోహన్ రెడ్డి. వైయస్ రాజశేఖర్ రెడ్డి పై ఉన్న ప్రజాభిమానాన్ని తాను పొందగలిగారు. తండ్రి మాదిరిగా సంక్షేమ పథకాలు అందించి ప్రజల మనసు గెలవాలని చూసారు. కానీ ప్రజలు మాత్రం జగన్మోహన్ రెడ్డిలో రాజశేఖర్ రెడ్డిని చూసుకోలేదు. మహానేత కుమారుడిగా ఒక్కసారి మాత్రమే ఛాన్స్ ఇచ్చారు. రెండోసారి మాత్రం చాన్స్ ఇవ్వలేదు. అయితే రాజశేఖర్ రెడ్డి చేయలేనంతగా.. కులాలను, వర్గాలను విడదీసి వారి అభిమానాన్ని పొందాలనుకున్నారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఒక్కసారి మాత్రమే అందులో కూడా సక్సెస్ అయ్యారు. రెండోసారి విఫలమయ్యారు. ఏపీలో ఎవరు అధికారంలోకి రావాలన్నా ప్రధాన సామాజిక వర్గంగా ఉన్న కాపులు మద్దతు ఉండాల్సిందే. అయితే ఆ కాపులను 2019 ఎన్నికల్లో టర్న్ చేసుకోవడంలో సక్సెస్ అయ్యారు జగన్మోహన్ రెడ్డి. కాపు రిజర్వేషన్ ఉద్యమం ద్వారా భారీగా లబ్ధి పొందారు. ఇప్పుడు కూడా అటువంటి వ్యూహాలకు పదును పెడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి విజయానికి కాపులే కారణమని జగన్మోహన్ రెడ్డి గుర్తించారు. అందుకే వారిలో చీలిక తేవాలని చూస్తున్నారు. కాపుల వేళ్ళతో కాపులను పొడిచే సరికొత్త ప్రయోగం చేస్తున్నారు. కాపు ఓటు బ్యాంకును చీల్చడమే కూటమిని దెబ్బతీసే ఏకైక మార్గం అని బలంగా నమ్ముతున్నారు. గత ఎన్నికల్లో కాపులు ఆదరించని వైసీపీ కాపు నేతలు చాలామంది ఉన్నారు. వారిని ముందు పెట్టి ఇప్పుడు రాజకీయ క్రీడ మొదలుపెట్టారు. ఒక అంబటి రాంబాబు, పేర్ని నాని, తోట త్రిమూర్తులు, గుడివాడ అమర్నాథ్, కన్నబాబు, బొత్స సత్యనారాయణ.. ఇలాంటి వైసీపీ కాపు నేతలను ముందు పెట్టి కాపుల విషయంలో బలమైన ప్రచారానికి జగన్ స్క్రిప్ట్ సిద్ధం చేశారు. పవన్ కళ్యాణ్ రూపంలో కూటమిలో డిప్యూటీ సీఎం పదవి ఉన్న కాపులకు ఎటువంటి ప్రయోజనం లేదని ప్రచారం మొదలుపెట్టారు. కాపు సామాజిక వర్గానికి ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని.. చంద్రబాబు ప్రయోజనాల కోసమే పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని కోణంలో వ్యతిరేకతను నూరి పోయాలని చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ పై కాపు యువతలో, ఓటర్లలో అసంతృప్తిని పెంచగలిగితే.. ఆ ఓట్లు ఆటోమేటిక్గా తమ వైపు టర్న్ అవుతాయన్నది జగన్ ఆలోచన. అయితే జగన్మోహన్ రెడ్డి కాపు సామాజిక వర్గ ఆలోచనను తక్కువగా అంచనా వేస్తున్నారన్న విశ్లేషణ ఉంది. ఎందుకంటే 2014 నుంచి 2019 మధ్య కాపుల విషయంలో జగన్ అనుసరించిన వైఖరి తెలియంది కాదు. ముఖ్యంగా చంద్రబాబు సర్కార్ ఇచ్చిన ప్రయోజనాలను సైతం రద్దుచేసి కాపులను ఒక ఓటు అస్త్రంగా మార్చుకున్న వైనాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకున్నారు. పైగా ఇదే వైసిపి కాపు నేతలు కాపు సామాజిక వర్గం విషయంలో చేసిన ప్రకటనలు కూడా గుర్తున్నాయి కాపు సామాజిక వర్గానికి. తమ కళ్ళను తమ చేతితో పొడుచుకునేందుకు కాపులు సిద్ధంగా లేరు. తప్పకుండా జగన్ ప్రయత్నం వికటిస్తుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## కోల్‌కతాలో పారిశ్రామిక దిగ్గజాలతో నారా లోకేశ్ వరుస భేటీలు

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. పెట్టుబడులను ఆకర్షించేందుకు ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ కోల్‌కతాలో పలు రంగాలకు చెందిన పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహించారు. ఈవీ, పునరుత్పాదక ఇంధనం, ఉక్కు, ఆగ్రో-ప్రాసెసింగ్ వంటి కీలక రంగాల్లో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు.

**భవిష్యత్ సాంకేతికత, హరిత ఇంధనంపై దృష్టి**

హిమాద్రి స్పెషాలిటీ కెమికల్స్ సీఎండీ అనురాగ్ చౌదరితో భేటీ అయిన మంత్రి లోకేశ్, రాష్ట్రంలో సిలికాన్-కార్బన్ యానోడ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరారు. "దక్షిణ భారతదేశ ఈవీ తయారీ కారిడార్‌కు ఏపీని కీలక సరఫరాదారుగా మార్చాలన్నది మా సంకల్పం. నెల్లూరు లేదా చిత్తూరు ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్లలో మీ యూనిట్ ఏర్పాటు చేయండి" అని లోకేశ్ ప్రతిపాదించారు. దీనితో పాటు, ఐఐటీ తిరుపతి లేదా ఆంధ్రా యూనివర్సిటీ భాగస్వామ్యంతో అమరావతిలో ఒక అధునాతన మెటీరియల్ ల్యాబ్‌ను స్థాపించాలని సూచించారు.

అలాగే, విక్రమ్ సోలార్ చైర్మన్ జ్ఞానేష్ చౌదరి, సీఈఓ అరుణ్ మిట్టల్‌తో సమావేశమై రాయలసీమలో ఇంటిగ్రేటెడ్ సోలార్ హబ్ ఏర్పాటు చేయాలని లోకేశ్ కోరారు. "రాబోయే ఐదేళ్లలో 78.5 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడం, రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, 7.5 లక్షల ఉద్యోగాలు సృష్టించడం మా ధ్యేయం" అని ఆయన వివరించారు. రిలయన్స్, ఎస్‌ఏఈఎల్ వంటి సంస్థలు ఇప్పటికే రాయలసీమలో భారీ సోలార్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

**ఉక్కు, అల్యూమినియం పరిశ్రమలకు ఆహ్వానం**

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన, రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభం నేపథ్యంలో ఉక్కు, నిర్మాణ సామగ్రికి భారీ డిమాండ్ ఏర్పడిందని లోకేశ్ తెలిపారు. శ్యామ్ మెటాలిక్స్, సూపర్ స్మెల్టర్స్, రష్మీ మెటాలిక్స్ సంస్థల ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమై, ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను వివరించారు. కృష్ణపట్నం, గంగవరం, విశాఖ ఓడరేవులు, పారిశ్రామిక కారిడార్లలో ఉన్న అనుకూలతలను ఆయన గుర్తుచేశారు.

శ్యామ్ మెటాలిక్స్ సంస్థ ఈవీ-గ్రేడ్ అల్యూమినియం తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, సూపర్ స్మెల్టర్స్ సంస్థ విజయనగరంలో ఏర్పాటు చేయనున్న స్టీల్ ప్లాంట్ సామర్థ్యాన్ని 2 ఎంటీపీఏకు విస్తరించాలని కోరారు. కార్మికుల నైపుణ్యాభివృద్ధికి ఒక ప్రత్యేక శిక్షణా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. రష్మీ మెటాలిక్స్ సంస్థ విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ సమీపంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్, డక్టైల్ ఐరన్ పైపుల తయారీ ప్లాంట్‌ను నెలకొల్పాలని ప్రతిపాదించారు.

**ఆగ్రో, హాస్పిటాలిటీ రంగాలపై ఐటీసీకి ప్రతిపాదనలు**

ప్రముఖ సంస్థ ఐటీసీ చైర్మన్ సంజీవ్ పూరితో భేటీ అయిన లోకేశ్, రాష్ట్రంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, హాస్పిటాలిటీ రంగాలపై దృష్టి సారించాలని కోరారు.

"ఆంధ్రప్రదేశ్‌తో కలిసి క్రాప్ వాల్యూ చైన్ క్లస్టర్లలో పెట్టుబడులు పెట్టాలి. వాతావరణ మార్పులను తట్టుకునే వంగడాల సృష్టిలో మాతో కలిసి పనిచేయాలి" అని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సంజీవ్ పూరి, ఏపీలో తమ సంస్థకు ఇప్పటికే బలమైన కార్యకలాపాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన కంపెనీల ప్రతినిధులు కూడా ప్రభుత్వ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని మంత్రి లోకేశ్ కు తెలిపారు.

## కొడాలి నానిపై విచారణకు ఏపీ ప్రభుత్వం అనుమతి

- మొదటి పేజి తరువాయి

ఎన్నికల సమయంలో అప్పటి ఎస్ఈసీ (రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి) నిమ్మగడ్డ రమేశ్, అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబుపై కొడాలి నాని చేసిన అత్యంత దారుణమైన వ్యాఖ్యల కేసులో.. ఆయనపై క్రిమినల్ విచారణ జరిపేందుకు ఏపీ ప్రభుత్వం అధికారికంగా అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పూర్తి వివరాల్లోకి వెళితే... 2021 ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కోడ్ అమల్లో ఉంది. ఆ సమయంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్న కొడాలి నాని ప్రెస్‌మీట్ పెట్టి... "చంద్రబాబును మెడపట్టి ఈ రాష్ట్రం నుంచి వెళ్లగొట్టాలి" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంతటితో ఆగకుండా, అప్పటి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కు కూడా దురుద్దేశాలు ఆపాదిస్తూ దూషణలకు దిగారు. ఈ వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దారుణంగా ఉల్లంఘించడమేనని నాటి ఎస్ఈసీ సంయుక్త కార్యదర్శి కృష్ణా జిల్లా ఎస్పీకి రిపోర్ట్ ఇచ్చారు. దీంతో గుడివాడ పోలీసులు స్థానిక కోర్టు అనుమతి తీసుకుని 2021 ఫిబ్రవరి 16న కొడాలి నానిపై ఐపీసీలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. చట్టం ప్రకారం ఎవరైనా ఒక వ్యక్తి మంత్రి పదవిలో ఉన్నప్పుడు... ఆయనపై నమోదైన క్రిమినల్ కేసును కోర్టు విచారణకు స్వీకరించాలన్నా, పోలీసులు ఛార్జ్‌షీట్ వేయాలన్నా ప్రభుత్వం నుంచి కచ్చితంగా ప్రాసిక్యూషన్ అనుమతి తీసుకోవాలి. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వమే అధికారంలో ఉండటంతో కొడాలి నానిపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వకుండా ఆ ఫైల్‌ను తొక్కిపెట్టారు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక పాత కేసుల ఫైళ్లు కదిలాయి. కృష్ణా జిల్లా కలెక్టర్ నుంచి వచ్చిన ప్రతిపాదనలను నిశితంగా పరిశీలించిన హోంశాఖ... కొడాలి నానిపై చర్యలు తీసుకునేందుకు ప్రాథమిక ఆధారాలు బలంగా ఉన్నాయని నిర్ధారించింది. ఈ మేరకు కోర్టులో విచారణ వేగవంతం చేసేందుకు వీలుగా కొడాలి నాని ప్రాసిక్యూషన్‌కు అనుమతినిస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు.

## వైసీపీ ట్రాప్ లో చింతమనేని

**ఏలూరు, జూన్ 19 పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులను రెచ్చగొట్టి మాట్లాడించడం ఒక అలవాటైన విద్య. ఒక విషయాన్ని వివాదాస్పదం చేయడం కూడా ఆ పార్టీకి తెలిసినంతగా మరో పార్టీకి తెలియదు. ఇప్పుడు దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విషయంలో అలానే చేసింది ఆ పార్టీ. ఆయనను రెచ్చగొట్టి.. రహదారిపైకి వచ్చేలా చేసి.. దానిపై వ్యతిరేక ప్రచారం చేయించి.. రాజకీయ లబ్ధి పొందాలని చూసింది. అందులో కొంత వరకు సక్సెస్ అయ్యింది కూడా. చింతమనేని ప్రభాకర్ కు వ్యతిరేకంగా లాయర్ ఈడుపుగంటి శ్రీనివాసరావు తో వైసిపి ఆడిన హైడ్రామా.. నిజంగా పక్కా పొలిటికల్ స్క్రీన్ తో చేసినదే. ప్రెస్మీట్లో లాయర్ ఈడుపుగంటి శ్రీనివాసరావు చింతమనేని ప్రభాకర్ రావు కుటుంబ సభ్యులకు విమర్శలు చేశారు. నా వెంట్రుక కూడా పీకలేరు అంటూ.. చింతమనేని లో ఉన్న ఆగ్రహాన్ని బయటకు తీసేలా చేసి రెచ్చగొట్టారు. అనుకున్నది సాధించగలిగారు. దెందులూరు లో గెలిచారు చింతమనేని ప్రభాకర్ రావు వైసీపీ నేత కొఠారు అబ్బయ్య చౌదరిపై. సహజంగానే మాస్ ఇమేజ్ ఉంది చింతమనేని ప్రభాకర్ కు. దానిని దెబ్బతీసేందుకు టిడిపి ముసుగు వేసుకొని ఉన్న లాయర్ ఈడుపుగంటి శ్రీనివాసరావును ఆశ్రయించారు. చింతమనేని ప్రభాకర్ ను ఆయనతో తిట్టించారు. చింతమనేని అనుచరులపై లేనిపోని ఆరోపణలు చేశారు. అంతటితో ఆగకుండా చింతమనేని కుటుంబ సభ్యులు, కుమార్తెలపై కూడా పరోక్ష వ్యాఖ్యలు చేసి ప్రభాకర్ లో ఉన్న ఆగ్రహాన్ని తట్టి లేపారు. ఈ మొత్తం ఒక పొలిటికల్ అజెండాగా సాగించారు అబ్బయ్య చౌదరి. లాయర్ ఈడుపుగంటి శ్రీనివాసరావు అబ్బయ్య చౌదరితో కలిపి చేసిన రాజకీయాన్ని టిడిపి హై కమాండ్ సైతం గుర్తించింది. అందుకే ఆయనను పార్టీ నుంచి బహిష్కరించింది. మొన్నటి ఎన్నికల్లో దెందులూరు నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు చింతమనేని ప్రభాకర్. ఓడిపోయిన అబ్బయ్య చౌదరి ఎలాగైనా నియోజకవర్గంలో నిలదొక్కుకోవాలని చూశారు. కూటమి ప్రభుత్వంతో పాటు చింతమనేని డిఫెన్స్ లో పడేయాలని ఒక లోతైన వ్యూహాన్ని రచించారు.

# నంద్యాలలో తమ్ముళ్ల తగువలాట

**కర్నూలు, జూన్ 19 పెన్ పవర్:** నంద్యాల జిల్లాలోని సగానికిపైగా నియోజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య నిత్యం వివాదాలు నడుస్తున్నాయి. నియోజకవర్గ వ్యవహారాలైనా, అధికారిక కార్యక్రమాలైనా, పార్టీ ప్రోగ్రామ్స్ అయినా సరే... రచ్చ జరక్కపోతే... ఆ కార్యక్రమం నిర్వహించిన ఫీల్ ఉండటం లేదని సొంత పార్టీలోనే సెటైర్స్ పడుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. తాజాగా జరిగిన నంద్యాల జిల్లా స్థాయి పార్టీ సమావేశాన్నే ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. ఆ సందర్భంగా వినిపించిన కోవర్ట్ వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరైన ఈ సమావేశానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అటెండ్ అవలేదు. పైగా పార్టీలో కోవర్ట్‌లు ఉన్నారని ఆమె అనడం కలకలం రేపింది. జిల్లాకు చెందిన మంత్రులు ఫరూక్, బీసీ జనార్థన్ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, ఏవీ సుబ్బారెడ్డి వంటి నేతలంతా కార్యక్రమంలో పాల్గొన్నారు. కానీ... సమావేశానికి గైర్హాజరైన భూమా అఖిల బయట మీడియాతో చేసిన వ్యాఖ్యలు రచ్చకు దారితీశాయి. ఆ సమావేశంలో పాల్గొనకపోవడం సంతోషంగా ఉందని అన్నారామె. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలను పక్కనబెట్టి, కోవర్టులను ముందుకు తీసుకువచ్చి మాట్లాడించడం కార్యకర్తలకు ఆమోదయోగ్యం కాదని అన్న మాటలు ఎవర్ని ఉద్దేశించి అన్న చర్చలు నడుస్తున్నాయి. ఈ పరిస్థితిని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని కూడా హెచ్చరించారు అఖిలప్రియ. పార్టీలో ఒకవైపు కష్టపడే నాయకులు, కార్యకర్తలు ఉంటే మరోవైపు కోవర్టులు ఉన్నారని అన్నారు మాజీ మంత్రి. పార్టీ కోసం పని చేయని వ్యక్తులు స్టేజీలపైకి ఎక్కి మైకులు పట్టుకుని మాట్లాడటం సరికాదన్నారామె. పని చేసే వాళ్లు, చేయని వాళ్లు ఒకే వేదిక మీదికి వస్తే విలువ ఏముంటుందన్నది అఖిల క్వశ్చన్. రాయలసీమలోని అన్ని నియోజకవర్గాల్లో గ్రూప్ రాజకీయాలు ఉన్నాయని, ఈ పరిస్థితిని సరిదిద్దాలని అధిష్టానానికి సూచించారు. పార్టీ అధినాయకత్వం కోవర్టులను గుర్తించి తప్పక చర్యలు తీసుకుంటుందన్న నమ్మకం ఉందంటూ ముక్తాయింపునిచ్చారు. దీంతో... మాజీ మంత్రి ఎవర్ని ఉద్దేశించి అంత తీవ్ర వ్యాఖ్యలు చేశారు? ఆమె టార్గెట్ ఎవరంటూ రకరకాల చర్చలు నడుస్తున్నాయి. వేదిక మీద మాజీ మంత్రితో విభేదించే నాయకులు పలువురు ఉండటంతో...వారిలో ఎవర్ని ఉద్దేశించి కోవర్ట్ వ్యాఖ్యలు చేశారన్నది ఆసక్తి కరంగా మారింది. ఆ విషయంలో ఎవరి విశ్లేషణలు వారికి ఉన్నా... ఎక్కువ మంది మాత్రం ఏవీ సుబ్బారెడ్డిని ఉద్దేశించే అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారట. అఖిలకు , ఏవీకి మధ్య విబేధాలు, వివాదాలు, కొట్లాటలు, కేసుల గురించి అందరికీ తెలిసిందే. ఆయన పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ ఏ ప్రోటోకాల్ ప్రకారం ఆయన్ని వేదికపై మొదటి వరుసలో కూర్చోబెట్టారంటూ టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితను ప్రశ్నించినట్టు తెలిసింది. పార్టీ పంపిన జాబితాలో ఆయన పేరు వుందని, అందుకే కార్యక్రమానికి, వేదికపైకి పిలిచామని చెప్పారట చరిత. అటు ఇన్ఛార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్ కూడా సమావేశంలో

మాట్లాడుతూ పార్టీ గ్రూపు రాజకీయాలను ప్రస్తావించారు. అందరిని కలుపుకొని వెళ్లాలని, గ్రూపు రాజకీయాలు పెట్టుకుంటే పార్టీతో పాటు వ్యక్తిగతంగా మీరు కూడా నష్టపోతారని అన్నట్టు తెలిసింది. ఆ సంగతి ఎలాఉన్నా... అఖిల ప్రియ కోవర్ట్ వ్యాఖ్యల చుట్టూనే ఎక్కువ డిస్కషన్ నడుస్తోంది. ఏవీ సుబ్బారెడ్డి అంతలా ఏం చేశారంటూ క్వశ్చన్ మార్క్ ఫేస్‌లు పెడుతున్నారట చాలామంది నేతలు. కొద్ది రోజుల క్రితమే మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మంత్రి ఫరూక్‌పై ఆటో నగర్ విషయంలో సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. ఇపుడు భూమా అఖిల ఏవీ సుబ్బారెడ్డిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానంటున్నారు. ఈ రకంగా మొత్తమ్మీద నంద్యాల టీడీపీలో వరుస వివాదాలు పెరుగుతుండగా..... అధిష్టానం ఎలా డీల్ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# మిత్రపక్షాల మధ్య లొల్లి

**అనంతపురం, జూన్ 19 పెన్ పవర్:** శ్రీసత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలో అధికార కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య పొలిటికల్ వార్ ఇప్పుడు తారస్థాయికి చేరింది. కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కోనేరు అభివృద్ధి పనులతో పాటు వివిధ ప్రభుత్వ పనుల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయంటూ బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి గళమెత్తడం స్థానికంగా తీవ్ర దుమారం రేపింది. అయితే, ఈ ఆరోపణలపై అధికారికంగా విచారణ జరిపించాల్సిన యంత్రాంగం కంటే.. స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలే ఎక్కువగా రియాక్ట్ అవుతూ కౌంటర్లకు దిగడం ఇక్కడ విచిత్రమైన వాతావరణాన్ని సృష్టిస్తోంది. నిజానికి, విష్ణువర్ధన్ రెడ్డి తన ప్రకటనల్లో ఎక్కడా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేరు గానీ, లేదా నిర్దిష్టంగా టీడీపీ నేతల పేర్లు గానీ ప్రస్తావించలేదు. కేవలం పనుల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మాత్రమే డిమాండ్ చేశారు. కానీ, ఎమ్మెల్యే అనుచరులు, టీడీపీ వర్గాలు ఈ ఆరోపణలు తమకే వర్తిస్తాయన్నట్లుగా ఫీలయ్యారు. అంతటితో ఆగకుండా, విష్ణువర్ధన్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారంటూ ఏకంగా పోలీసులకు ఫిర్యాదు చేయడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచింది. పనులు సవ్యంగా జరిగితే విచారణకు వెనుకాడాల్సిన అవసరం లేదని, కానీ ఇలా పోలీసులను ఆశ్రయించడం చూస్తుంటే ఏదో దాస్తున్నారనే అనుమానాలు పెరుగుతన్నాయంటున్నారు. కదిరి కూటమి రాజకీయాల్లో మరో విచిత్రమైన ట్రెండ్ నడుస్తోంది. స్థానికంగా ప్రజా సమస్యలపై, ఇతర అక్రమాలపై బీజేపీ నేతలు గొంతెత్తితే చాలు.. వారిపై వెంటనే వైసీపీ కోవర్ట్ అనే ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నారని బీజేపీ నేతలంటున్నారు. నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే ఉన్నంత మాత్రాన, మిత్రపక్షంగా ఉన్న బీజేపీ అసలు ఏ కార్యక్రమాలు చేయకూడదా? ప్రజా పక్షాన నిలబడకూడదా? అని బీజేపీ క్యాడర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కలిసి పోరాడి, ఇప్పుడు అధికారంలోకి రాగానే తమ ఉనికిని పూర్తిగా దెబ్బతీయాలని చూడటం ఏ రకమైన కూటమి ధర్మమని కమలదళం ప్రశ్నిస్తోంది. ఇటీవల జరిగిన కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు, రథోత్సవం వేళ కూడా ఈ ఇద్దరు నేతల మధ్య ఆధిపత్య పోరు రచ్చకెక్కింది. ఏటా సాంప్రదాయబద్ధంగా రథోత్సవంలో పాల్గొనే విష్ణువర్ధన్ రెడ్డిని కట్టడి చేసేందుకు ఎమ్మెల్యే కందికుంట పోలీసుల ద్వారా హౌస్ అరెస్ట్ చేయించారనే ఆరోపణలు వచ్చాయి. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే కదిరి వేదికగా టీడీపీ కార్యకర్తలకు.. కమలనాథులకు మధ్య ఇంత పెద్ద గ్యాప్ రావడం రాష్ట్ర కూటమి నేతలను కలవరపరుస్తోంది. వార్ ఇలాగే కొనసాగితే, అది కేవలం కదిరికే పరిమితం కాకుండా రాయలసీమ వ్యాప్తంగా కూటమి ఐక్యతను దెబ్బతీసే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కదిరి రాజకీయం ముందు ముందు ఏ మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

# కాకినాడ పామాయిల్ తోటలో మిస్టరీ!

## రెండేళ్ల జ్ఞానేశ్వరి ఏమైంది? ఆ 35 నిమిషాల్లో ఏం జరిగింది?

**కాకినాడ, జూన్ 19: పెన్ పవర్:** నిశ్శబ్దంగా ఉన్న ఆ పామాయిల్ తోటలు ఇప్పుడు ఒక తీరని వేదనను, అంతుచిక్కని మిస్టరీకి కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. కన్నవారి కళ్ల ముందే ఆడుకుంటూ కనిపించకుండా పోయిన రెండేళ్ల చిన్నారి జ్ఞానేశ్వరి ఉదంతం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. కేవలం 35 నిమిషాల గ్యాప్‌లో ఆ పసిపాప ఎటు వెళ్లింది. ప్రాణ స్నేహితుడిలా వెంట వెళ్లిన పెంపుడు కుక్క మౌనంగా తిరిగి వచ్చి ప్రాణాలు ఎందుకు వదిలింది? అనే ప్రశ్నలకు సమాధానాలు చిక్కడం లేదు. కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్. అగ్రహారంలో జూన్ 6న మొదలైన ఈ అన్వేషణ... నేటికి ఓ కొలిక్కి రావడం లేదు. డ్రోన్లు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, వందలాది మంది పోలీసులు రంగంలోకి దిగినా ఫలితం శూన్యం. ఈ క్రమంలో పోలీసులు చేస్తున్న ఒక వింత ప్రయోగం ఇప్పుడు అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. పాపను అడవి జంతువులు ఏమైనా తీసుకెళ్లాయా అనే కోణంలో మాంసం నింపిన బొమ్మలతో ఆపరేషన్ మొదలు పెట్టారు. జూన్ 6వ తేదీన తల్లిదండ్రులు గణేష్, భవానితో కలిసి పామాయిల్ తోటకు వెళ్లింది చిన్నారి జ్ఞానేశ్వరి. తల్లిదండ్రుల మధ్య జరిగిన సమన్వయలోపం కారణంగా ఆ పసిపాప ఒంటరిగా మిగిలిపోయింది. పోలీసులు నిర్ధారించిన దాని ప్రకారం సరిగ్గా 35 నిమిషాల వ్యవధిలో బాలిక మాయమైంది. సమాచారం అందిన వెంటనే యంత్రాంగం అలెర్ట్ అయినప్పటికీ, ఆ దట్టమైన తోటల్లో పాప



ఆచూకీ దొరకలేదు. ఈ కేసులో అత్యంత విషాదకరమైన, మిస్టరీగా మారిన అంశం వారి పెంపుడు కుక్క. పాపా వెంట వెళ్లిన ఈ కుక్క జూన్ 9న ఒంటరిగానే ఇంటికి చేరింది. ఇంటికి వచ్చినప్పటి నుంచి ఆహారం తీసుకోకుండా వింతగా ప్రవర్తించింది. దీనికి జీపీఎస్ ట్రాకర్ అమర్చి పాపా ఎక్కడ ఉందో కనుగొనే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. సుమారు 80 కిలోమీటర్లు ఆ తోటల చుట్టూ తిరిగి ఆ కుక్క, చివరకు జూన్ 13న మరణించింది. వైరల్ ఇన్ఫెక్షన్ లేదా నాలుగు రోజులు ఆహారం లేకపోవడం వల్ల అది చనిపోయి ఉంటుందని భావించారు. పాపను అడవి జంతువులు ఏమైనా ఎత్తుకెళ్లాయా అన్న అనుమానంతో అధికారులు ఒక షాకింగ్ ఆపరేషన్ చేపట్టారు. తోటలో ఒక ఇనుప బోను ఏర్పాటు చేసి అందులో చిన్నారిని పోలిన రెండు బొమ్మలను ఉంచారు. ఆ బొమ్మల లోపల మాంసం ముక్కలను నింపి, జంతువులను ఆకర్షించేలా ప్లాన్ చేశారు. దీనికి తోడు చుట్టూ కెమెరా ట్రాప్లను పెట్టారు. వన్యమృగాల కదలికలను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. జ్ఞానేశ్వరి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతోపాటు అధునాతన డ్రోన్లతో తోటలను జల్లెడ పడుతున్నారు. అడవితోపాటు సమీపంలోని సంచార జాతుల పైన కూడా పోలీసులు నిఘా పెట్టారు. డీఎస్పీ తిలక్ స్వయంగా ఈ ఆపరేషన్ పర్యవేక్షిస్తున్నారు. చిన్నారి ఆచూకీ తెలిపిన వారికి జిల్లా యంత్రాంగం లక్ష రూపాయల రివార్డు ప్రకటించింది. ఇదే సమయంలో సోషల్ మీడియాలో వస్తున్న నెగెటివ్ వార్తలపై పోలీసులు సీరియస్ అయ్యారు. అవాస్తవాలు ప్రచారం చేస్తే లీగల్‌గా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌పై ఆర్‌సీబీ సీఈవో క్లారిటీ.. ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్

### కోహ్లీ మరో 3-4 ఏళ్లు ఆడతాడని స్పష్టం చేసిన రాజేశ్ మీనన్
### ఆర్‌సీబీ, విరాట్ ఒకే నాణేనికి రెండు వైపులని అభివర్ణించిన వైనం
### కోహ్లీలో సత్తా, ఫిట్‌నెస్ తగ్గలేదని.. అతని ఆకలి చావదని ప్రశంస
### రిటైర్మెంట్ తర్వాత కూడా కోహ్లీ ఆర్‌సీబీతోనే ఉంటాడని వెల్లడి
### ఐపీఎల్ 2026లో అద్భుత ఫామ్‌తో జట్టుకు టైటిల్ అందించిన కోహ్లీ



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ భవిష్యత్తుపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) సీఈవో రాజేశ్ మీనన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విరాట్ కోహ్లీ కనీసం మరో మూడు, నాలుగేళ్లు ఆర్‌సీబీ తరఫున ఆడతాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కోహ్లీలో ఆట పట్ల ఆకలి, ఫిట్‌నెస్ ఏమాత్రం తగ్గలేదని, అతని రిటైర్మెంట్ ఇప్పట్లో ఉండబోదని స్పష్టం చేశారు. అంతేకాదు, ఆటగాడిగా కెరీర్ ముగిసిన తర్వాత కూడా కోహ్లీ ఆర్‌సీబీతోనే తన ప్రయాణాన్ని కొనసాగిస్తాడని చెప్పడం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.
సీఎన్‌బీసీ టీవీ18తో మాట్లాడుతూ రాజేశ్ మీనన్ ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. “ఆర్‌సీబీ, విరాట్ ఒకే నాణేనికి రెండు వైపుల వంటివారు. ఒకవేళ ఆటగాడిగా కోహ్లీ కెరీర్ ముగిసిన తర్వాత కూడా అతడు లేని ఆర్‌సీబీని ఊహించుకోలేను. అయితే, రాబోయే మూడు, నాలుగేళ్ల పాటు అతను కచ్చితంగా ఆడతాడు. అతడు చాలా ఫిట్‌గా ఉన్నాడు. అతనిలోని ఆకలి ఎప్పటికీ చావదు. ఈ ఐపీఎల్ సీజన్‌లో మీరు అతని ఎనర్జీ, పరుగులు, దూకుడు అన్నీ చూశారు. కాబట్టి మరో నాలుగు సంవత్సరాలు ఆడటంలో ఎటువంటి సందేహం లేదు” అని మీనన్ పేర్కొన్నారు.
రాజేశ్ మీనన్ వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ ఐపీఎల్ 2026 సీజన్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. ఈ టోర్నీలో 675 పరుగులతో నాలుగో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. ముఖ్యంగా తన ఐపీఎల్ కెరీర్‌లోనే అత్యుత్తమంగా 165.84 స్ట్రైక్ రేటును నమోదు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అత్యంత కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో 75 పరుగులతో అజేయంగా నిలిచి, ఆర్‌సీబీ వరుసగా రెండోసారి టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో వరుసగా రెండు టైటిళ్లు గెలిచిన మూడో జట్టుగా ఆర్‌సీబీ చరిత్ర సృష్టించింది.
ఐపీఎల్ ప్రారంభమైన 2008 నుంచి విరాట్ కోహ్లీ ఆర్‌సీబీకి మూలస్తంభంలా నిలిచాడు. ఈ లీగ్ చరిత్రలో అత్యధిక పరుగులు (9,336), అత్యధిక సెంచరీలు (8) చేసిన ఆటగాడిగా తిరుగులేని రికార్డులను నెలకొల్పాడు. 2016లో ఒకే సీజన్‌లో 973 పరుగులు చేసి అసాధారణ ఫీట్‌ను అందుకున్నాడు.
కేవలం ఐపీఎల్‌లోనే కాదు, అంతర్జాతీయ క్రికెట్‌లోనూ విరాట్ కోహ్లీ తనదైన ముద్ర వేశాడు. తన దూకుడైన కెప్టెన్సీ, నిలకడైన బ్యాటింగ్, ఉన్నతమైన ఫిట్‌నెస్ ప్రమాణాలతో భారత క్రికెట్ స్వరూపాన్నే మార్చేశాడు. ఐసీసీ టెస్టు, వన్డే, టీ20 ర్యాంకింగ్స్‌లో ఏకకాలంలో నంబర్ వన్ స్థానంలో నిలిచిన ఏకైక భారత ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఈ నేపథ్యంలో కోహ్లీ భవిష్యత్తుపై ఆర్‌సీబీ సీఈవో చేసిన వ్యాఖ్యలు ఫ్రాంచైజీకి అతనిపై ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని తెలియజేస్తున్నాయి.

## ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి యువరాజ్ సింగ్ ఎంట్రీ?.. ఐపీఎల్ 2027కు భారీ ప్లాన్స్!





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (Xూా 2027) రాబోయే సీజన్‌కు ముందే ఒక బిగ్గెస్ట్ అప్‌డేట్ క్రికెట్ వర్గాల్లో హల్‌చల్ చేస్తోంది. టీమిండియా లెజెండరీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ (బజతీఖుయి ాఅఅస్త్రష్ట) మెంటార్/కోచ్ అవతారం ఎత్తబోతున్నాడు. ఐపీఎల్‌లో ఇప్పటి వరకు ఒక్కసారి కూడా టైటిల్ గెలవని ఢిల్లీ క్యాపిటల్స్ (ణవశ్రీష్ట్రఱ ఝుజూఞుశ్రీం) జట్టు.. తమ తొలి ట్రోఫీ లక్ష్యంగా యువరాజ్ సింగ్‌ను కోచింగ్ స్టాఫ్‌లోకి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. యువీకి ప్రొఫెషనల్ క్రికెట్‌లో ఇదే మొదటి కోచింగ్ కావడం విశేషం.

**లేట్‌గా వచ్చినా.. లేటెస్ట్‌గా వస్తున్న యువీ:**
టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. ఢిల్లీ క్యాపిటల్స్ సీనియర్ ప్రతినిధి ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేశారు. యువరాజ్ సింగ్ లాంటి లెజెండ్ డగౌట్‌లో ఉండాలని ఎవరు కోరుకోరు?.. ఆయన కోచింగ్ రేసులోకి కాస్త లేట్‌గా వచ్చి ఉండొచ్చు, కానీ అతనికి యువ ఆటగాళ్లను ఎలా గైడ్ చేయాలో బాగా తెలుసు.. అతను కేవలం ఫోన్లలో సలహాలు ఇచ్చే టైప్ కాదు.. ఎండనక, వాననక గంటల తరబడి నెట్స్ వెనుక నిలబడి ప్లేయర్ల తప్పులను సరిదిద్దే హ్యాండ్స్-ఆన్ మెంటార్.. అతని రాక ఢిల్లీ టీమ్‌కు కొండంత బలాన్ని ఇస్తుందని వెల్లడించాడు.

**దాదాతో జతకట్టనున్న సిక్సర్ల కింగ్:**
ఐపీఎల్‌లో జరిగిన అంతర్గత ఒప్పందం ప్రకారం.. రాబోయే రెండేళ్ల పాటు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు బాధ్యతలను జీఎంఆర్ గ్రూప్ చూసుకోనుంది. జీఎంఆర్ క్రికెట్ డైరెక్టర్‌గా ఉన్న మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మళ్లీ మెన్స్ టీమ్‌లోకి రీ-ఎంట్రీ ఇస్తున్నాడు. ఇటీవల సౌతాఫ్రికా T20 (SA20) లీగ్‌లో ప్రిటోరియా క్యాపిటల్స్ జట్టును ఫైనల్ వరకు తీసుకెళ్లిన దాదాను.. ఢిల్లీ క్యాపిటల్స్ తమ హెడ్ కోచ్‌గా ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. దీంతో గంగూలీ-యువరాజ్ సింగ్ ల సూపర్ హిట్ కాంబినేషన్‌ను మనం మళ్లీ ఢిల్లీ డగౌట్‌లో చూడబోతున్నాం.

**కెప్టెన్ గా కేఎల్ రాహుల్?.. పంత్ వర్సెస్ కుల్దీప్ ట్రేడ్:**
ఈ కోచింగ్ మార్పులతో పాటు ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ మేనేజ్‌మెంట్‌లో మరికొన్ని ఊహించని ట్విస్టులు కూడా ఉన్నాయి. ఐపీఎల్ 2027 సీజన్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ ను నియమించబోతున్నట్లు టాక్ నడుస్తుంది. అలాగే లక్నో సూపర్ జెయింట్స్ మాజీ కెప్టెన్ రిషభ్ పంత్‌ను మళ్లీ ఢిల్లీలోకి తెచ్చుకుని.. బదులుగా ఢిల్లీ స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను లక్నో టీమ్‌కు ట్రేడ్ చేసేందుకు భారీ స్కెచ్ నడుస్తోందట.

## కోహ్లీ-రోహిత్‌కు 2027 వరల్డ్ కప్ డోర్ క్లోజ్.. బీసీసీఐ సైలెన్స్‌తో పెరిగిన ఉత్కంఠ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జట్టు ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో దూసుకుపోతోంది. వచ్చే ఏడాది (2027) జరగబోయే వన్డే ప్రపంచకప్ లక్ష్యంగా బీసీసీఐ ఇప్పటి నుంచే రోడ్‌మ్యాప్ సిద్ధం చేస్తోంది. అయితే భారత క్రికెట్ అభిమానుల మైండ్‌లో మెదులుతున్న ఒకే ఒక్క బిగ్గెస్ట్ క్వశ్చన్.. రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ఈ మెగా టోర్నీలో ఆడతారా లేదా?.. ఈ హాట్ టాపిక్‌పై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా స్పందించారు. కానీ, ఆయన ఈ ప్లాన్స్‌పై మౌనంగా ఉన్నారు.. ఇవన్నీ బోర్డ్‌రూమ్ సీక్రెట్స్ అంటూ మాట దాటేశారు.

**వ్యూహాత్మక చర్చలు.. బయటకు చెప్పలేం:**
వరల్డ్ కప్ ప్రణాళికలపై దేవజిత్ సైకియా పీటీఐ (ూు×) తో మాట్లాడుతూ.. బోర్డులో చాలా అనుభవజ్ఞులైన నిపుణులు, సెలెక్టర్లు ఉన్నారని, నిర్ణయాలన్నీ అందరితో చర్చించి తీసుకుంటామని చెప్పారు. ఇవి వ్యూహాత్మక (stీఖ్వస్త్రఱఎ) చర్చలు కాబట్టి, వీటిని మీడియా ముందు గానీ, పబ్లిక్‌గా గానీ రివీల్ చేయడానికి తనకు అనుమతి లేదని, ఇలాంటి విషయాలు బోర్డ్‌రూమ్‌లోనే ఉండాలని ఆయన తేల్చి చెప్పారు. ఒకవైపు కోచ్ గౌతమ్ గంభీర్ యంగ్ టీమ్‌ను బిల్డ్ చేయాలని చూస్తుంటే.. రోహిత్, కోహ్లీలు మాత్రం వరల్డ్ కప్ ఆడాలని కసితో ఉన్న తరుణంలో ఈ కామెంట్స్ ఆసక్తికరంగా మారాయి.

**రోహిత్, విరాట్ ఫామ్ కీలకం:**
కెరీర్ చివరి దశలో ఉన్నా.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలలో ఇంకా చాలా క్రికెట్ మిగిలే ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.. కోహ్లీ ఐపీఎల్ 2026 లో అద్భుతమైన ఫామ్‌తో అత్యధిక పరుగులు చేసిన టాప్-4 బ్యాటర్లలో ఒకడిగా నిలిచాడు. గాయం కారణంగా ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌కు దూరమైనప్పటికీ.. త్వరలోనే ఇంగ్లాండ్ సిరీస్ నాటికి టీమ్‌లోకి రీ-ఎంట్రీ ఇవ్వనున్నాడు. మరోవైపు, ఐపీఎల్ 2025 సీజన్ ముంబై ఇండియన్స్ తరఫున రోహిత్‌కు అంతగా కలిసిరాలేదు (9 మ్యాచ్‌ల్లో 283 రన్స్ ). కానీ, ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో 48 రన్స్ కొట్టి మంచి టచ్‌లో కనిపించాడు. వరల్డ్ కప్ లోపు తన పాత ఫామ్‌ను అందుకోవాలని హిట్ మ్యాన్ చూస్తున్నాడు.

# వెంకటేష్ డబుల్ ధమాకా..100 రోజుల్లో 2 సినిమాలు!

విక్టరీ వెంకటేష్ రూటే సపరేట్ ఎలాంటి హడావుడి, ఆర్భాటం లేకుండా సైలెంట్‌గా బాక్సాఫీస్ హిట్లు కొట్టడం ఆయనకు మాత్రమే సాధ్యం. సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లు అందుకుని ఫుల్ ఫామ్‌లో ఉన్న వెంకీ.. ఇప్పుడు తన అభిమానులకు సరికొత్త డబుల్ ట్రీట్ ఇవ్వడానికి రెడీ అయ్యారు. కేవలం 100 రోజుల గ్యాప్‌లోనే రెండు భారీ సినిమాలతో థియేటర్లలో సందడి చేస్తూ బాక్సాఫీస్ వద్ద డబుల్ ధమాకా సృష్టించబోతున్నారు. ఆ వివరాలు చూద్దాం..

**దసరా బరిలో ఆదర్శ కుటుంబం:**
వెంకటేష్ సోలో హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ ‘ఆదర్శ కుటుంబం’ ఒకటి. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. భారీ తారాగణం, ప్యూర్ ఫ్యామిలీ ఎమోషన్స్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న దసరా మరియు గాంధీ జయంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. త్రివిక్రమ్ మార్క్ డైలాగులు, వెంకీ టైమింగ్ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానున్నాయి.



**స్టార్‌డమ్ నిర్వచనాలను మారుస్తున్న వర్ధమాన బహుభాషా తార కావ్య థాపర్**

**సంక్రాంతి విందుగా ‘వెంకీ – అనిల్’ 5వ చిత్రం:**
‘ఆదర్శ కుటుంబం’ విడుదలైన సరిగ్గా 100 రోజుల గ్యాప్‌తో వెంకటేష్ మరో భారీ సినిమాతో జనం ముందుకు రానున్నారు. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం లో గురువారమే ఘనంగా ప్రారంభ మైన ఈ చిత్రం 2027 సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది. ఎఫ్2, ఎఫ్3 లాంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న ఐదో సినిమా ఇది. ఈసారి నందమూరి కళ్యాణ్ రామ్ కూడా తోడవడంతో థియేటర్లలో నవ్వుల పండగ గ్యారెంటీ అనిపిస్తోంది.



**వంద రోజుల్లో 2 మూవీస్ :**
అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో కీర్తి సురేష్, కృతిశెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీ కి జీవీ మ్యూజిక్ అందిస్తున్నాడు సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఇక వెంకటేష్ నటించిన మూడు సినిమాలు ఒకే ఏడాదిలో విడుదల కావడం, అందులో రెండు సినిమాలు కేవలం వంద రోజుల గ్యాప్‌లో రావడం ప్రత్యేకం.వెంకటేష్ నుంచి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు వస్తుండటంతో అటు ఫ్యాన్స్, ఇటు టాలీవుడ్ థియేటర్ల యజమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఇక త్రివిక్రమ్ క్లాస్ ఫ్యామిలీ ఎమోషన్స్, అనిల్ రావిపూడి ఊరమాస్ కామెడీ మార్క్.. ఈ రెండూ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తాయో చూడాలి. ఇక ఫుల్ ఫామ్ లో ఉన్న వెంకటేష్, రాబోయే దసరా, సంక్రాంతి సీజన్లను తన సినిమాలతో ఎలా రూల్ చేస్తారో చూడాలి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com